అమృతాంజనహారి
గ్రామరమంధు
Amrutanjan — అన్ని చర్మ వ్యాధులకు

ఆంధ్రపత్రిక

30 to 32

అమృతాంజనము
అన్ని నొప్పులకు దివ్యామృతము

The Andhra Patrika - Madras సంపుటం 44. సంచిక 157 FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO సోమవారం 9-9-1957 Reg. No. M. 1118 4 పుటలు 7 నయాపైసలు

విదేశ వ్యవహారాల కార్యాలయంలో సెప్టెంబరు 5 వ తేదీన ప్రధానమంత్రి శ్రీ హూ ఘనా ప్రభుత్వ ఆర్థిక మంత్రి శ్రీ గట్టెమాతోనూ, విద్యామంత్రి శ్రీ సి. టి. నిలాండర్‌తోనూ మాట్లాడుతున్నారు.

అందిన వృత్తి మోసమే: రాబడి జైలు శిక్ష

సిద్ధాంతత్యాగాప్పీలు: 1965 దాకా కటకూల వెనుక 'ఉబ్బసం'

హైదరాబాదు, సెప్టెంబరు 7: అనంతపురం అసిస్టెంట్ సెషన్సుజడ్జి విధించిన నాలుగు సంవత్సరాల కఠినశిక్షా, సేలం సెంట్ సెషన్సుజడ్జి విధించిన అయిదున్నర సంవత్సరాల కఠినశిక్షా ఏకకాలంలో అనుభవించవలసినట్టు నిర్ణయించవలసినదిగా బి. వెంకటరావు అనే ఉబ్బసంరోగి దాఖలుచేసిన దరఖాస్తును హైకోర్టు న్యాయమూర్తి శ్రీ మనో [illegible] తీర్పు చెప్పారు.

వెంకటరావు అనే బి. వి. రావు ఉబ్బసం రోగి; మోసం, అక్రమంగా డబ్బు కాజేసిన నేరం, (లాగడచేసిన నేరాల కారణంగా) శిక్షాన్యాయతి 1975 నిబంధనల ప్రకారం అయిదున్నర సంవత్సరాల కఠినశిక్షకు అనుభవిస్తున్నాడు. సేలం సెంట్ సెషన్సుజడ్జి ఈ శిక్ష విధించాడు. ఈ శిక్ష అయిపోగానే-ఇవే నేరాలకు అనంతపురం అసిస్టెంట్ సెషన్సుజడ్జి విధించిన నాలుగు సంవత్సరాల కఠినశిక్షను వెంకటరావు అనుభవించవలసి ఉంటుంది. పైన వివరించిన నిబంధనల నేరాలను చేయడం ఈ పెద్దమనిషి ప్రత్యేకత. ఏదో అప్పుడప్పుడు ఎవరినైనా మోసంచేయడం తప్పితే వెంకటరావు మర్యాదస్తుడు; కన్నడం, తమిళం, తెలుగు వచ్చు. నేర విచారణకు న్యాయస్థానానికి తీసుకురాగానే తనకు నేరం ఒప్పుకుని తనకూ, న్యాయస్థానానికీ క్షమ తెప్పిస్తాడు. అయితే, సిద్ధాంతంప్రకారం ఆ తీర్పుపై అప్పీలు చేస్తాడు.

1946 జూన్ ఆఖరువారంలో వెంకటరావుకు మూడుసంవత్సరాల కఠినశిక్ష, రెండు సంవత్సరాలపాటు పోలీసుల కాపలా తిరుచినాపల్లి అసిస్టెంట్ సెషన్సుజడ్జి విధించాడు. ఆ శిక్ష పూర్తి అయి, జైలునుంచివచ్చి తొమ్మిది నెలలయినా అయిందో లేదో సరిగ్గా ఆవే నేరాలకు మూడు సంవత్సరాల కఠిన శిక్ష, మూడు సంవత్సరాలపాటు పోలీసుకాపలా వెంకటరావుకు మధుర అసిస్టెంట్ సెషన్సుజడ్జి విధించాడు. ఆ శిక్ష అనుభవించి 1953 మార్చి ఆఖరువారంలో వెంకటరావు విడుదల కావలసింది.

ఒక న్యాయవాది కుమారుడు శ్రీ కరుంబయ్యతో 1954 లో వెంకటరావు స్నేహం కలిపాడు. తనది వెంనపూరానీ, తను నగలవర్తకుడినని శ్రీ కరుంబయ్యకు వెంకటరావు చెప్పాడు. 1954 నవంబరు మొదటివారంలో అధికారుల అనుమతితో అత్తూరు రైలు స్టేషనులో ఉంటూ, కరుంబయ్యతోనూ—తనజేబు ఎవరో కొట్టేశారనీ—వెంటనే రు 50 తంతి మనియార్డరుద్వారా పంపించవలసినదిగా శ్రీ కరుంబయ్య తండ్రికి వెంకటరావు తంతి ఇచ్చాడు. శ్రీ కరుంబయ్య తండ్రి వెంటనే ఆ డబ్బు తంతి మనియార్డరుద్వారా పంపించాడు. నవంబరు 4 వ తేదీ సాయంకాలం డబ్బు వచ్చింది కరుంబయ్య సేలునవెంకటరావే ఆడబ్బు తీసుకున్నాడు. శ్రీ కరుంబయ్య అనే స్టేషనుమాస్టరు మనియార్డరుఫారం మీద సాక్షిసంతకం పెట్టాడు. ఈ నేరానికి వెంకటరావుకు అయిదున్నర సంవత్సరాల కఠిన శిక్షను సేలం అసిస్టెంట్ సెషన్సుజడ్జి విధించాడు.

ఈలోగా 1955 జూన్ మాసంలో లేదిన వెంకటరావు ఇంకొక నేరం

[2 వ పుట చూడుడు]

స్టేషన్ మాస్టర్ల సమ్మెవాయిదా

నాగపూర్, సెప్టెంబరు 7: అఖిల భారత స్టేషన్ మాస్టర్లు, అసిస్టెంటు స్టేషన్‌మాస్టర్ల ప్రత్యేక సమావేశం, యీ నెల 15 నుంచి సమ్మె ప్రారంభించాలన్న తమ వెనుకటి నిర్ణయాన్ని తప్పనిసరి పరిస్థితుల మూలంగా వాయిదా వేస్తూ, తీర్మానించింది.

అయితే ప్రధాని విజ్ఞప్తికి సమ్మె నోటీసును ఉపసంహరించాలని, కేంద్ర కార్యవర్గం, కార్యాచరణ సంఘాలు చేసిన ప్రతిపాదనను మాత్రం యీ సమావేశం అమోదించలేదు.

తమ కోరికలను పాటించేందుకు ఏదైనా ఒక ఉద్యమాన్ని రూపొందించాలని కోరుతూ, యీ సమావేశం కార్యవర్గం. కార్యాచరణ సంఘాలను ఆదేశించింది. ఈ ఉద్యమంలో సమ్మెనుకూడా చేర్చవచ్చును.

గరివిడి మాంగనీస్ గనులకు విద్యుచ్ఛక్తి సప్లయి

తీగెలు వెయ్యడానికి డబ్బు ఇవ్వవలసినదిగా కేంద్రానికి విజ్ఞప్తి

['ఆంధ్రపత్రిక' ప్రతినిధి]

హైదరాబాదు, సెప్టెంబరు 8: "గరివిడి మాంగనీస్ గనులకు విద్యుచ్ఛక్తి సప్లయి తీగెలను వేయించేందుకు రు 50 లక్షల విదేశీ ద్రవ్యం ఇవ్వవలసిన అవసరాన్ని ప్రణాళికల నిర్ణాయకసంఘం ఉపాధ్యక్షుడు శ్రీ వి. టి. కృష్ణమాచారికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రతినిధులు నచ్చచెప్పారు." అని ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి నిన్న అన్నారు.

ముఖ్యమంత్రి ఇంకా ఇట్లా చెప్పారు: "ఆంధ్రలో ఎరువుల ఫ్యాక్టరీ ఒకదానిని ఏర్పాటు చేయవలసిన అవసరాన్ని కూడా ప్రణాళికలసంఘం ఉపాధ్యక్షునికి నచ్చచెప్పాము. ఆయన సానుభూతితో యీ సమస్యను పరిశీలిస్తామన్నారు."

ముఖ్య మంత్రి నివాసంలో ప్లానింగ్ కమిషన్ ఉపాధ్యక్షునితో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వప్రతినిధులు నిన్నగంటసేపు సమావేశాలు జరిపారు. చిన్న నీటిపారుదల పథకాలను గురించే ఎక్కువ సేపు సమావేశాలు జరిపారు. రాష్ట్రానికి ఎంత డబ్బు ఇచ్చినా అనతికాలంలో మంచి ఫలితాలను చూపిస్తామని శ్రీ వి. టి. కృష్ణమాచారికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రతినిధులు చెప్పారు. చిన్న నీటిపారుదల పథకాల్లో ఒక్కొక్కదానికి మహా అయితే కొన్ని వేల రూపాయలు అవుతాయి. కేటాయింపుల లోని కొన్ని పథకాలకు మాత్రమే డబ్బు ఖర్చుచేసి మంచి ఫలితాలను సాధించేందుకు ప్రయత్నిస్తామని శ్రీ కృష్ణమాచారికి చెప్పామని ముఖ్య మంత్రి వివరించారు.

గరివిడి మాంగనీస్ గనులకు దాదాపు 25 వేల కిలోవాట్ల విద్యుచ్ఛక్తికావాలి. కావలసిన విద్యుచ్ఛక్తి సప్లయి చెయ్యడానికి రాష్ట్ర ప్రభుత్వం ఇదివరకే అంగీకరించింది. విద్యుచ్ఛక్తి సప్లయి తీగెలను వెయ్యడంవంటి పనులకు ఈ రు. 50 లక్షలూ కావాలి.

ఆంధ్రలో ఎరువుల ఫ్యాక్టరీని ఏర్పాటు చేసే సంగతిపై ముఖ్య మంత్రి ఇట్లా అన్నారు: "మన రాష్ట్రానికి సాలుకు సుమారు లక్ష టన్నుల ఎరువులు కావాలి. రాష్ట్రంలోనే ఎరువుల ఫ్యాక్టరీని ఏర్పాటుచేస్తే పక్కాలం లో రైతులకు ఎరువులు సప్లయి అయ్యే అవకాశం ఉంటుంది. ఒక రూపాయి చవకగా ఎరువులు సప్లయి కావడం కంటే తరుణంలో సప్లయి కావటం ఎక్కువ ముఖ్యం."

వ్యాపారస్థులెవరైనా ఎరువుల ఫ్యాక్టరీని ఏర్పాటు చెయ్యరాదా అని ఒక విలేకరి ప్రశ్నించగా "పెట్టుబడి ఏదీ? ఎరువుల ఫ్యాక్టరీకి కోట్లాది రూపాయల పెట్టుబడి కావాలి" అన్నారు ముఖ్యమంత్రి.

ప్రణాళిక ఈయేటి కేటాయింపులలో ఇంకా కోతలుంటవనే వదంతులు శ్రీ వి. టి. కృష్ణమాచారి రాక కారణంగా వైదొలగినందుకు ముఖ్య మంత్రి సంతోషం ప్రకటించారు.

రాబోయే సమావేశంలో జాతీయాభివృద్ధి మండలి వివరాలను చర్చించనదనీ స్థూలంగా కార్యవిధాన నిర్ణయాలను పరిశీలిస్తుందనీ ముఖ్య మంత్రి చెప్పారు.

రాష్ట్రంలో చిన్న నీటి వనర్ల అభివృద్ధి పథకాలకు ఈయేడు కేటాయించిన డబ్బు కాక అదనంగా డబ్బు ఇవ్వవలసినదిగా ప్రణాళికల నిర్ణాయక సంఘాన్ని రాష్ట్ర ప్రభుత్వం కోరింది. అందుకు సంబంధించిన ప్రతిపాదనలను శ్రీ వి. టి. కృష్ణమాచారికి అందచేశారు. సానుభూతితో పరిశీలిస్తానని శ్రీ వి. టి. కృష్ణమాచారి హామీ ఇచ్చారు.

సిరియా ప్రజలకు చౌహామీ

హాంకాంగ్, సెప్టెంబరు 7: ప్రస్తుతం, సామ్రాజ్యవాదాన్ని ప్రతిఘటిస్తున్న వారిలో సిరియాప్రజలు అగ్రగాములని చైనా ప్రధాని శ్రీ చౌఎన్‌లై ప్రశంసించినట్లు, నవచైనా వార్తాసంస్థ ప్రకటించింది. ఈ పోరాటంలో చైనా ప్రజలు సిరియాను సమర్థిస్తున్నారని, సిరియా యువకుల ప్రతినిధి వర్గానికి శ్రీ చౌ హామీయిచ్చారు.

కాశ్మీర్‌కు సమితి సైన్యం పంపాలనే ప్రతిపాదన

ప్రతిఘటించవద్దని పాక్ అభ్యర్థన: సోవియెట్ నిరాకరణ

కరాచీ, సెప్టెంబరు 7: ఐక్యరాజ్యసమితి సైనికదళాన్ని కాశ్మీరుకు పంపాలంటూ తాను చేసిన ప్రతిపాదనను ప్రతిఘటించవద్దని పాకిస్తాన్ ఇటీవల చేసిన అభ్యర్థనను సోవియెట్ యూనియన్ నిరాకరించినదని ఇక్కడి రాజకీయ అభిజ్ఞవర్గాలవారు నేటిరాత్రి చెప్పారు. జనవాక్య నిర్ణయానికి ప్రాతిపదికగా కాశ్మీరునుంచి ఉభయపక్షాల సైన్యాలు వైదొలగేట్లు చేయడానికి తన ప్రతిపాదన ఉపకరిస్తుందని పాకిస్తాన్ భావిస్తూన్నది.

పాకిస్తాన్ అభ్యర్థన నిరాకరించినట్లు సోవియెట్ ప్రభుత్వం మాస్కోలోని పాకిస్తాన్ రాయబారిద్వారా తెలియపరచినదని అభిజ్ఞవర్గాలవారు చెప్పారు.

కాశ్మీరులో సమితి సైన్యాన్ని ప్రవేశపెట్టే ప్రతిపాదనపట్ల లోగడ అవలంబించిన వైఖరిని పునః పరిశీలించమని పాకిస్తాన్ ప్రభుత్వం ఇటీవల రష్యాకు విజ్ఞప్తిచేసినది. క్రిందటి ఫిబ్రవరినెలలో భద్రతామండలి సమావేశంలో ఆ ప్రతిపాదన చేసినప్పుడు సోవియెట్ యూనియన్ దానిని వీటో చేసినది.

కాశ్మీరులో జనవాక్య నిర్ణయానికి ఏర్పాటుచేయడానికి ప్రాతిపదికగా ఉభయపక్షాల సైన్యాలు వైదొలగేటట్లు చేయడానికి సమితిసైన్య దళం ప్రవేశపెట్టడం ఒక్కటే మార్గమని, కాశ్మీరు సమస్య శాంతియుతంగా పరిష్కరించడానికి అది దోహదం ఇస్తుందని పాకిస్తాన్ రష్యాకు నివేదించినది.

సమితిసైన్యాన్ని పంపడానికి అంగీకరించే పక్షంలో తన ఆక్రమణలోని కాశ్మీరు ప్రాంతంనుంచి తన సైన్యాలను ఉపసంహరించడానికి సంసిద్ధంగా ఉన్నట్లు పాకిస్తాన్ తెలియపరచినది.

ఉభయపక్షుల సైన్యాలు కాశ్మీరు నుంచి వైదొలగేట్లు చేసే విషయమై భారతప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకొనడానికి ఉన్న చిక్కులను కూడా పాకిస్తాన్ వివరించినది.

'సార్వభౌమాధికారానికి విరుద్ధం'

సర్వతంత్ర స్వతంత్రమైన దేశంలో విదేశాలసైన్యాలు ప్రవేశపెట్టడంవల్ల ఆదేశం సార్వభౌమాధికారానికి భంగం కలుగుకుందని, ఆ విధమైన చర్యలకు తాను ప్రతికూలమని సోవియెట్ యూనియన్ పాకిస్తాన్‌కు పంపిన సమాధానంలో తెలియపరచినదని అభిజ్ఞవర్గాలవారు చెప్పారు.

క్రిందటి ఏడాది నవంబరులో సమితి సైన్యాన్ని సీనాయి ప్రాంతంలో ప్రవేశపెట్టే ప్రతిపాదనను సోవియెట్ యూనియన్ బలపరచినది. ఈజిప్టు ఆ ప్రతిపాదనను అంగీకరించడమే తాను దానిని బలపరచడానికి కారణమని, నూయజ్ వ్యవహారానికి కాశ్మీరు సమస్యకు పోలిక ఏమీలేదని సోవియెట్ యూనియన్ తెలియపరచినది.

కాశ్మీరులో సమితిసైన్యం ప్రవేశపెట్టే ప్రతిపాదనను రష్యా ప్రతిఘటించడం పాకిస్తాన్‌కు ఆశ్చర్యం కలిగించలేదు. రష్యాపై ఖరిపాకిస్తాన్‌కు తెలుసు. అయినా రష్యా తన అభిప్రాయానికి వచ్చేటట్లు చేయడానికి పాకిస్తాన్ మరొకసారి ప్రయత్నించినది.

పాకిస్తాన్ వాదాన్ని బలపరిస్తే తప్ప ఈ ప్రాంతంలో శాంతికి భంగం కలుగుతుందని, కాశ్మీరు సమస్య పరిశీలించడానికి భద్రతామండలి ఈ నెల 24 వ తేదీన సమావేశ మైనప్పుడు కాశ్మీరు నుంచి సైన్యాలు వైదొలగేట్లు చేయడానికి ఒక పథకం రూపొందించాలని పశ్చిమ మిత్రదేశాలకు నచ్చజెప్పడానికి పాకిస్తాన్ ఇక తన యావచ్ఛక్తితో కృషి చేయగలదని ఇక్కడివారు చెప్పుతున్నారు.

పాక్ వాదం

సమితి కాశ్మీరు సంఘం 1948 ఆగస్టులో చేసిన తీర్మానములోని రెండవ భాగాన్ని పాకిస్తాన్ అమలుపరచినదని, ఇంక దానిని భారతదేశం అమలుపరచడమే తరువాయి అని పాక్ వాదం. కాశ్మీరు సమస్య శాంతియుతి పరిష్కారానికి తన ఈ వాదం అంగీకరించడం ఒక్కటే మార్గమని పాకిస్తాన్ అమెరికా సంయుక్త రాష్ట్రాల ప్రభుత్వానికి నివేదించినది.

భారతదేశం తన సైన్యాలు ఉపసంహరించడానికి అంగీకరించితే కాశ్మీరు నుంచి తన సైన్యాలుకూడా ఉపసంహరించడానికి సంసిద్ధంగా ఉన్నట్లు పాకిస్తాన్ సూచించవచ్చు.

పాక్ విదేశాంగమంత్రి శ్రీ ఫిరోజ్ ఖాన్‌నూన్ భద్రతామండలి సమావేశానికి హాజరు కావడానికి ఈ నెల మధ్యలో ఇక్కడినుంచి న్యూయార్కుకు బయలుదేరి వెళ్ళనున్నారు. మార్గమధ్యంలో ఆయన రెండు మూడు రోజులపాటు లండనులో గడుపుతారు. విదేశాంగశాఖ కార్యదర్శి శ్రీ జేగ్ ఆయనవెంట వెళ్ళుతారు.

ఉత్తరాదిన ఆంధ్ర చేతిపనుల ప్రదర్శన కేంద్రాలు

అవసరమని సంజీవరెడ్డి అభిప్రాయం

హైదరాబాదు, సెప్టెంబరు 7: ఉత్తరప్రదేశ్ చేతిపనుల ప్రదర్శనా కేంద్రానికి ముఖ్య మంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి నేడు ప్రారంభం చేస్తూ చేతి పనులలో ప్రసిద్ధికెక్కి ఎంతో అందం, ఆకర్షణ, కలిగిన వస్తువులు తయారుచేసే ఆంధ్రకు కూడా లక్నో, తదితర నగరాలలో ప్రదర్శనా కేంద్రాలుండాలని సూచించారు. ముఖ్యమంత్రి ఇంకా యిలా అన్నారు:

"ఉత్తరప్రదేశ్‌కు పవిత్రమైన గంగా యమునలను, హిమవత్పర్వతశ్రేణిని ప్రకృతి ప్రసాదించి శోభాయమానం చేసింది. ప్రపంచాన్ని సంభ్రమాశ్చర్యాలలో ముంచగల రమణీయమైన తాజ్‌మహల్ ను ఒక మానవమాత్రుడు ప్రసాదించాడు. నిజంగా ఉత్తరప్రదేశ్ అదృష్టమేనని చెప్పాలి. అపారమైన సంపదలతోబాటు విశాలమైన భూభాగంగల ఉత్తమశ్రేణికి చెందిన రాష్ట్రం అది."

"ఈ ప్రదర్శనలో వుంచిన చేతిపనుల వస్తువులు చూడ ముచ్చటవుతున్నాయి. అద్భుతమైన వస్తువులను తయారు చేయగల ఆంధ్రులుకూడా మీ వస్తువులను చూసి చకితులవుతున్నారు."

"చేతి వస్తువులలో వున్న ఆకర్షణ, ప్రత్యేకత, ఫ్యాక్టరీలలో లక్షల సంఖ్యలో తయారయ్యే వస్తువులలో ఏమాత్రం కన్పించవు. ఈ నగిషి, మెరుగు వాటికి రావు."

"రాజులు, జమీందార్లు, పోషణ, యీ పరిశ్రమకు ఎంతమాత్రం లభ్యం కాదు. అందుకని వీటికి యీ నాడు దుర్గతి పట్టింది. కనుక చేతివృత్తులమీద జీవించేవారు ఇక చౌకగా అవసరమైన వస్తువులను తయారు చేయాలి"

"ప్రతిరాష్ట్ర రాజధానిలోను ప్రదర్శనశాలలు తెరుస్తారని ఆశిస్తాను. లక్నో, తదితర నగరాలలో ఆంధ్ర చేతి వస్తువుల ప్రదర్శన కేంద్రాలుకూడా తెరవాలి."

ఉత్తర ప్రదేశ్ పరిశ్రమల అడిషనల్ డైరెక్టరు శ్రీ మహమ్మద్ బత్ ప్రసంగిస్తూ దక్షిణ భారతంలో ఇదే మొదటి ప్రదర్శన కేంద్రమని, ఉత్తరాదిన అనేక నగరాలలో ఇని నెలకొల్పి వున్నామని తెలిపారు.

సిరియాపై లెబనాన్ అధ్యక్షునితో సౌహార్ద చర్చ

బిరూట్ (లెబనాన్), సెప్టెంబరు 7: సౌదీ అరేబియా రాజు శ్రీ సౌహూద్ రియాద్ నుంచి ఒక స్మాత్తుగా యిక్కడికి వచ్చారు.

వచ్చీ రావటంతోనే వీరు లెబనాన్ అధ్యక్షుడు శ్రీ కామిల్లీ చామూన్‌తో కలుసుకొని చర్చలు ప్రారంభించారు. పశ్చిమాసియా పరిస్థితిపై, ముఖ్యంగా సిరియాను గురించి వీరు చర్చలు జరుపుతున్నట్లు భావిస్తున్నారు.

హైద్రాబాద్‌కు రైలు సౌకర్యాల అభివృద్ధి

కేంద్రమండల జనరల్ మేనేజర్ ప్రకటన

బొంబాయి, సెప్టెంబర్ 7: ఆంధ్ర మధ్యప్రదేశ్ రాజధానినగరాలైన హైద్రాబాద్, భోపాల్‌లకు రైలు సౌకర్యాలను అభివృద్ధిపరచటం జరుగుతుందని కేంద్రరైల్వే వినియోగదారుల సలహాసంఘం 11 వ సమావేశంలో ప్రసంగిస్తూ యీ మండల జనరల్ మేనేజర్ శ్రీ యమ్. యన్. చక్రవర్తి చెప్పారు.

కేంద్ర రైల్వేలోని చాలామార్గాల్లో అదనంగా రైళ్లను విడిచి అవకాశం లేదంటూ, కాజీపేట, డోర్నకల్; బల్హార్షా కాజీపేటలమధ్య యీ పరిస్థితి దాదాపు ఏర్పడ్డదని శ్రీ చక్రవర్తి తెలియజేశారు. ఇలాంటి ప్రాంతాలలో అదనంగా రైళ్ళను నడపటానికి వీలుగా మార్గాలకు అధికం చేసేపనులకు ఎక్కువ ప్రాధాన్యం యిస్తున్నామన్నారు.

ప్రపంచబ్యాంకు సహాయంతో అత్యవసరసామగ్రి

ఈ సంవత్సరం ప్రపంచబ్యాంకు యిచ్చిన 9 కోట్ల డాలర్ల ఋణసహాయంతో భారత రైల్వేలకు కావలసిన అత్యవసర సామగ్రిని కొనటానికి వీలైందని గూడా వీరు చెప్పారు.

బాలభట విన్యాస కేంద్రాల ప్రోత్సాహం

కేంద్రంచేరు. 120 వేలు మంజూరు

హైదరాబాదు, సెప్టెంబరు 7: భారత బాలభటులు, గైడ్ల (ఆంధ్రశాఖ) సంఘానికి రు. 120 వేలను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసింది. "విన్యాస కేంద్రాల" ("క్యాంపింగ్ గ్రౌండ్స్") ప్రోత్సాహం నిమిత్తం ద్వితీయ ప్రణాళికా కాలానికి ఈ మొత్తాన్ని మంజూరు చేశారు.

రాష్ట్రశాఖ ప్రధాన కార్యస్థానం పరిపాలనా అవసరాల నిమిత్తం 1957-58 సంవత్సరానికి గ్రాంటుగా రు. 30 వేలు ఆంధ్ర ప్రభుత్వం కూడా మంజూరుచేసింది.

హైదరాబాదు, మదనపల్లి, విజయనగరంలను విన్యాస కేంద్రాలుగా నిర్ణయించారు.

భారత్‌కు వైకౌంట్ విమానం రాక

న్యూఢిల్లీ, సెప్టెంబరు 7: ఇండియన్ ఏర్‌లైన్ కార్పొరేషన్‌కు మొదటి వైకౌంట్ విమానం ఈ నెల 20 వ తేదీ నాటికి వస్తుంది. ఈ విమానాలను పదింటిని ఈ సంస్థ కొంటోంది. ఈ విమానాలను దేశంలోని ముఖ్య విమాన మార్గాలలో ప్రవేశపెడతారు. ఇందుకు తొమ్మిది తాత్కాలిక మార్గాలను నిర్ణయించారు. ఈ విమానాలు ఆక్లోబరు నుండి ప్రయాణాలు ప్రారంభిస్తాయి. ఢిల్లీ, హైదరాబాదు, మద్రాసు, కలకత్తా, మార్గంలోఇటు అటు నడుస్తాయి

45 దేశాల పిల్లలకు బహుమతుల సమర్పణ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 7: చిత్రలేఖనం, రచనలలో 'శంకర్స్ వీక్లీ' జరిపిన పోటీల బహుమతులను 45 దేశాల పిల్లలకు రాష్ట్రపతి రాజేంద్ర ప్రసాద్ పంచిపెట్టారు. కెనడా, జపాన్‌లకు మొదటి 22 బహుమతులు వచ్చాయి. ఉత్తమ పెయింటింగ్‌కు రాష్ట్రపతి బంగారు పతకాన్ని జూడిత్ తీసికెన అనే 15 ఏళ్ళ కెనడా బాలుడు పొందాడు. రష్యా పిల్లలకు 19, అమెరికాకు 14, సింహళం 7, చైనా 6, భారతదేశానికి 88 బహుమతులు వచ్చాయి. వీటిలో 25 బహుమతుల ఖర్చును శ్రీ నెహ్రూ భరించారు. ఈ బహుమతులను ఢిల్లీలోని రాయబార కార్యాలయ అధిపతులు, సుశ్రూష్యోద్యోగులు తీసికొన్నారు. ఈ ఉత్సవానికి శ్రీ నెహ్రూ కూడా హాజరయ్యారు.

దేశ వ్యాపారానికి మళ్లించే ఎగుమతి వస్త్రాలపై పన్ను

బిల్లుకు లోక్‌సభ ఆమోదం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 7: వస్త్రాల ఎగుమతులను హెచ్చించేందుకుగాను దేశ వ్యాపారానికి మళ్లించే ఎగుమతి కోటాలపై పన్ను విధించే బిల్లును, ఒకే యాజమాన్యంలోని మిల్లులకు కలిసి ధోతీల ఉత్పత్తి కోటాలను నిర్ణయించడానికి ప్రభుత్వానికి అధికారం ఇచ్చే బిల్లును లోక్‌సభ నేడు ఆమోదించింది.

మొదటి బిల్లు ప్రకారం ఎగుమతికి నిర్ణయించిన వస్త్రాలను దేశంలో వ్యాపారానికి వినియోగిస్తే పన్ను ధిస్తారు. ఒక దర్జీ గజం వస్త్రానికి ఆరు నయాపైసలనుండి 12 నయాపైసలవరకు ఈ పన్నును వేస్తారు. దేశంలో గిరాకీ అధికంగా ఉన్నందువల్ల, ధరలుకూడా హెచ్చుగానే ఉన్నందువల్లా గత రెండు సంవత్సరాలలోను వస్త్రాల ఎగుమతి తగ్గిందని వాణిజ్య శాఖామంత్రి శ్రీ నిత్యానందకనుంగో తెలిపారు. గిరాకీ పెరిగినంతగా ఉత్పత్తి అభివృద్ధి కాలేదు. అందువల్ల మగ్గాలను అధికంగా పెట్టడానికి అనుమతి ఇచ్చే మిల్లులు తమ ఎగుమతి కోటాలను దేశ వ్యాపారానికి వినియోగిస్తే, అదనపు ఎక్సైజు సుంకాన్ని విధించవలసివస్తోంది. నాణ్యమైన వస్త్రాలను చౌకగా ఉత్పత్తి చేయకపోతే, విదేశ వ్యాపారంగంలో భారతదేశానికి స్థానం ఉండదని ఈ బిల్లును విమర్శించినవారికి ఆయన హెచ్చరిక చేశారు.

ఒకే యాజమాన్యంలోని మిల్లులకు ఏకంగా ధోతీల ఉత్పత్తి కోటాలను నిర్ణయించడానికి ప్రభుత్వానికి అధికారం ఇచ్చే బిల్లును కూడా సభ ఆమోదించింది. ఇక వస్త్రాల సంవత్సరాలు దాటిపోయినవి. అలవలసిన అధికపన్ను చెల్లించవలసి ఉండదని భావిస్తున్నానని, అప్పటికే చేసేత వస్త్రాలకు రక్షణ అవసరం లేకుండా మిల్లువస్త్రాలతో పోటీచేయవచ్చునని శ్రీ కనుంగో అన్నారు.

ఈ బిల్లులను శ్రీ కనుంగో ప్రతిపాదిస్తున్న సమయంలో చేసేత, మిల్లు వస్త్రాల సమస్యనుగురించి ఆచార్య రంగా, మంత్రి ఘర్షణపడ్డారు. చేసేత పరిశ్రమపట్ల ప్రభుత్వం ఔదాసీన్యంగా ఉందని విమర్శిస్తూ, శ్రీ రంగా అన్న మాటలను రికార్డునుంచి తొలగించారు. కటువైన భాష ఉపయోగించినందుకు మంత్రికి శ్రీ రంగా క్షమాపణ చెప్పుకొన్నారు.

రాష్ట్రప్రభుత్వాల కోరికపై అంతర రాష్ట్ర సంస్థల పునర్నిర్మాణానికి కేంద్రానికి అధికారం ఇచ్చే బిల్లును కూడా సభ ఆమోదించింది. రాష్ట్రపునర్నిర్మాణంవల్ల ఈ బిల్లు అవసరమైంది.

వ్యవసాయాదిరంగాలలో పనిచేసే వారి కనీసవేతనాలను నిర్ణయించేందుకు 1959 ఆఖరువరకూ అవకాశం ఇచ్చే బిల్లుపై సభలో చర్చ పూర్తి కాలేదు. 1948 లో ఆమోదించిన చట్టాన్ని పూర్తిగా అమలుపరచలేదని శ్రీమతి సుచేత కృపలానీ, శ్రీ అరుణచంద్ర గుహ తీవ్రంగా విమర్శించారు. నైతుల కూలీల నిరక్షరాస్యత, చిన్న కమతం దారులసామర్థ్యం మొదలైన కొన్ని ప్రత్యేక చిక్కులు కలగడంవల్ల వ్యవసాయకూలీల కనీసవేతనాలను నిర్ణయించడం ఆలస్యం కావలసిందనీ, 3600 గ్రామాలలోని వస్త్రుల చిల్లర అమ్మకంధరలను సేకరిస్తున్నామనీ, వీటి ప్రాతిపదికపై వ్యవసాయకూలీల జీవన ప్రమాణం సూచికను రూపొందిస్తామనీ కార్మికశాఖ ఉపమంత్రి శ్రీ అబిద్ అలీ అన్నారు.

శ్రీ సిబ్బన్‌లాల్ సాక్సేనా: నైతుల శ్రేయస్సునుగురించి ప్రభుత్వం బహిరంగా మాట్లాడడం మినహా వారికొనగూడే ఉపకారం ఏమీ లేదు.

శ్రీమతి సుచేత కృపలానీ: ఈ కనీస వేతనాల నిర్ణయం జాప్యంగిరుగు ఇక ప్రభుత్వం కోరదని భావిస్తున్నాను.

దేశవ్యాపారానికి త్రిప్పే ఎగుమతి వస్త్రాలపై అధికసుంకం విధించడంవల్ల ఎగుమతులకు అధిక అవకాశం కలుగుతుందని ఈ పన్ను విధించేటప్పుడు పైమాటలు తూలి శ్రీ కనుంగో అన్నారు. ఇందువల్ల మిల్లులలో అధిక మిరమగ్గాలను ఏర్పాటుచేస్తారని ఆశిస్తున్నానని, దిగుమతులంగా వస్త్రాల ఎగుమతులు అభివృద్ధిచెందుతాయనీ ఆయన అన్నారు.

వస్త్రాలను నిరికిగా ఎగుమతిచేయాలని ప్రభుత్వం భావిస్తే, చేసేత పరిశ్రమవారులకు సకల సదుపాయాలూ కలుగచేయాలనీ, వీరు తయారుచేసే వస్త్రాలకు సరసమైనధరలు ఉండేటట్లు చూడాలనీ శ్రీ యన్. జి. రంగా అన్నారు.

గ్రామీణ వృత్తుల వారసత్వం

కొత్త చట్ట పలితం: హైకోర్టులో దరఖాస్తు

హైదరాబాదు, సెప్టెంబరు 7: హిందూ ధర్మశాస్త్రానికి అనుగుణంగా-అంటే 1895 లో ఆ చట్టం అమలులో ఉన్నప్రకారం గ్రామీణ వృత్తుల వారసత్వం చట్టం అమలులోకి వచ్చింది. ఇప్పుడు కూడా అదేవిధంగా గ్రామీణ వృత్తుల వారసత్వ చట్టాన్ని అమలుజరపాలా లేక ఆ తరువాత చట్టంలో వచ్చిన మార్పులను న్యాయస్థానాలు పరిగణనలోకి తీసుకోవాలా అనే సమస్య హైకోర్టు న్యాయమూర్తి శ్రీ సత్యనారాయణరాజు పరికిలనకు వచ్చింది. బాగా ఆలోచించి నిర్దిష్టమైన నిర్ణయం చేయవలసిన న్యాయశాస్త్రాంశం ఈ వ్యవహారంలో ఉన్నది కనుక హైకోర్టు న్యాయమూర్తులలో కొందరు కలసి దీనిని పరిశీలించాలని న్యాయమూర్తి శ్రీ సత్యనారాయణరాజు నిర్ణయించారు.

అభియోగం వివరాలిని: "గుడిమెళ్ళంక గ్రామంలో కుమ్మరవృత్తి వారసత్వానికి సంబంధించిన అభియోగమిది. ఇంతకుపూర్వం ఆ వృత్తిచేసిన వ్యక్తికి బాబాయీ పెత్తండ్రి అయిన వ్యక్తి కొడుకునని ఆ వృత్తి వారసత్వమూ, వేతనమూ తనకు రావాలని యేళ్ళి పాపయ్య దరఖాస్తు పెట్టాడు. అయితే వారసత్వం చట్టానికి జరిగిన సవరణచట్టం ప్రకారం తామే దగ్గర వారసులమని అదివరకు ఆ వృత్తి చేసిన వ్యక్తి తోబుట్టువులు కూడా దరఖాస్తు పెట్టారు. మదరాసు గ్రామీణ వృత్తుల వారసత్వచట్టం అమలులోకి వచ్చేప్పటికి అమలులోఉన్న హిందూ ధర్మశాస్త్రాన్నే పరిగణనలోకి తీసుకోవాలనీ, ఆ చట్టంలోని 12 వ నిబంధనలో స్పష్టంగా ఉన్నదనీ, గ్రామీణ వృత్తుల చట్టం అమలులోకి వచ్చేప్పటికి ఉన్న సంప్రదాయం, చట్టం ప్రకారమే వారసత్వాన్ని నిర్ణయించాలనీ అమలాపురం డెప్యూటీ కలెక్టరు నిర్ణయించారు. చట్టానికి తిరువాతి వచ్చిన సవరణలను లెక్కలోకి తీసుకోరాదన్నారు. తెదనుగుణంగానే ఆ అధికారి తీర్పుచెప్పాడు. దానిపై అద

రాయబార కార్యాలయాలు

సైన్యాధికారులు వద్దని లిబియా విజ్ఞప్తి

త్రిపోలి (లిబియా), సెప్టెంబరు 7: లిబియాలోని విదేశాల కార్యాలయాలలోఉన్న సైనిక ప్రతినిధులను వెంటనే ఉపసంహరించవలసినదని, రాయబార కార్యాలయాల్లో ఆ పదవులు రద్దు చేయమని కోరినట్లు లిబియా ప్రధాన మంత్రి శ్రీ మజీద్ కూబార్ నేడు ఇక్కడ వెల్లడి చేశారు.

అరబ్‌లీగ్ ప్రణాళిక ననుసరించి ఈ చర్య జరిపినట్లు శ్రీ కూబార్ వివరించారు. సభ్యదేశాల ఆంతరంగిక వ్యవహారాలలో జోక్యం కలిగించుకోవరాదని లీగ్ ప్రణాళిక నిషేధిస్తున్నది.

అమెరికా "మరతులు ఏమీ విధించకుండా" లిబియాకు సహాయం చేస్తున్నదని, అది లిబియాకు లాభదాయకమైనదని శ్రీ కూబార్ పత్రికావిలేఖరులతో చెప్పారు.

చిట్ టెండరు నోటీసు

వేలు వేసిన టెండర్లు యీ దిగువ నుదహరించిన పనికిగాను శ్రీ గోదావరి తూర్పు డివిజను ఎగ్జిక్యూటివ్ యింజనీయర్ వారిచే భవశేశ్వరములో వారి ఆఫీసుపద్ద 5-10-57 తేదీని సాయంత్రం 5 ఘంటలవరకు తీసుకొనబడును.

(1) పనిపేరు: కాకినాడ లో సాంకేతికశిక్షణాల కార్యాలయ నూతన భవనము ఒకటవ మరియు రెండవ అంతస్తులు నిర్మించుట.

(2) కంట్రాక్టు ఫారము: కె-2.

(3) ధరావతు సొమ్ము: రూ. 10,000/-

(4) టెండరు షెడ్యూలు ఖరీదు: రు. 10,15 (అమ్మకపుపన్ను సహా)

అన్ని వివరములుగలపత్రములు 20-9-57 తేదీనుంచి గోదావరి తూర్పు డివిజను కార్యాలయమునుంచి పైచెప్పిన సొమ్ము చెల్లించి పొందవచ్చును.

సూపరింటెండింగు యింజనీరు,
భవశేశ్వరము సర్కిలు.
తే 2-9-57: భవశేశ్వరము.

రష్యాపై యుద్ధ సన్నాహాలు

అట్లాంటిక్ మండలిపై ఆరోపణ

మాస్కో, సెప్టెంబర్ 6: అట్లాంటిక్ మండలి రాజ్యాలు ముఖ్యంగా పశ్చిమజర్మనీ, బాల్టిక్ ప్రాంతంలో సోవియెట్ రష్యాపై యుద్ధానికి తురుకుగా సన్నాహాలు చేస్తున్నాయని సోవియెట్ సైన్యం పత్రిక రెడ్ స్టార్ ఇవాళ ప్రకటించింది.

ఉత్తర అట్లాంటిక్ రాజ్యాల సైన్యాలు, యీ మధ్య పశ్చిమ బాల్టిక్‌లో, అనుమానానికి తావిచ్చేంతి ఎక్కువగా తమ కార్యకలాపాలు సాగిస్తున్నాయని ఈ పత్రిక ఆరోపించింది.

బాల్టిక్ నౌకాదళాధిపత్యాన్ని నిర్మించడము, పశ్చిమ జర్మనీ నౌకదళాన్ని హిట్లర్ వాటి దళాధిపతులను చేర్చి, అట్లాంటిక్ నౌకాబలాలను ఈ ప్రాంతంలో సమీకరించడం రష్యాపై యుద్ధ సన్నాహాలు తీవ్రం చేయడానికేనని వ్రాసింది.

బర్మాలో మెర్గుయి పట్టణంపై విద్రోహుల దాడి

రంగూన్, సెప్టెంబరు 7: మోల్మీన్‌కు దక్షిణంగా 200 మైళ్ళలో సముద్ర తీరంలో ఉన్న మెర్గుయి పట్టణంపై దాదాపు 80 మంది విద్రోహులు నిన్న ఉదయం దాడి జరిపారు. విద్రోహులు ఏడు మోటార్ పడవలు వశపరచుకొన్నారు. ఆ పడవలకు చెందిన దాదాపు 40 మంది నావికులను శిక్షదీలుగా పట్టుకొని తమవెంట తీసుకొనిపోయారు.

విద్రోహులగుంపు మెర్గుయిలోని ప్రభుత్వ ఖజానా దోచుకొనడానికి ప్రయత్నించారు. రెండు గంటలసేపు పోరాడి పోలీసు రక్షకదళమే, సైనికులు వారిని తరిమివేశారని ఇక్కడికి చేరిన వార్తల వల్ల తెలుస్తున్నది. ఖజానా కాపలా దారులలో ఒకరు విద్రోహుల నాయకుని తుపాకితో కాల్చి చంపారు.

హంగరీనుండిపారిపోయిన రచయిత

టోల్నా, సెప్టెంబరు 6: హంగరీలోని మాజీ ప్రధాని భవిష్యత్తు ఏమిటో తమకు తెలుసునని, కొద్దిరోజుల క్రితం అందిన వార్తలీనాడు ధృవపడ్డాయనీ, ఈ విషయం తనతో జెయిలులో ఉన్నవారి ద్వారా తెలిసిందనీ, కాని వారిని బయట పెట్టనని హంగరీనుండి పారిపోయి వచ్చిన రచయిత జార్జ్ హోర్వత్ అన్నారు.

ఈయన అంతర్జాతీయ రచయితల మహాసభకు హాజరు కావున్నారు.

భద్రతామండలి సభ్యత్వానికి జపాన్ పోటి

టోకియో, సెప్టెంబరు 7: భద్రతా మండలికి జరుగనున్న ఎన్నికలో జపాన్ అభ్యర్థిత్వాన్ని బలపరచడానికి విశ్వ రాజ్య సమితి సభ్యదేశాలు 81 లో 33 దేశాలు వాగ్దానం చేసినవని జపాన్ విదేశాంగమంత్రి శ్రీ ఎయిచిరో ఫుజియామా నేడు ఇక్కడ ప్రకటించారు.

అమెరికాలో నీగ్రో తెల్లజాతుల సహవిద్య

ఫెడరల్ న్యాయమూర్తి తీర్పు

లిటిల్ రాక్ (అర్కాన్సాస్), సెప్టెంబరు 7: ఇక్కడి కేంద్ర ఉన్నత పాఠశాలలో నీగ్రో, తెల్లజాతుల సహ విద్యాభ్యాసం తక్షణం కొనసాగాలని లిటిల్ రాక్ పాఠశాల పాలకమండలి దాఖలు చేసిన అర్జీపై తీర్పు యిస్తూ ఫెడరల్ న్యాయమూర్తి శ్రీ రొనాల్డ్ డేవిస్ ఆదేశించారు.

ఈ విచ్ఛిన్నవిధానం వెంటనే అమలు జరగాలని, న్యాయమూర్తి లోగడ ప్రకటించిన తీర్పును యీయదావేయాలని కోరుతూ పాఠశాల మండలి అర్జీ దాఖలు చేయగా శ్రీ డేవిస్ పై విధంగా తీర్పిచ్చారు.

పాలకమండలి కోరిన విధంగా వాయిదాను మంజూరుచేస్తే, న్యాయమూర్తి ఉత్తరువును తరువాత అమలు జరపటం జరుగుతుందనీ పాఠశాల మండలి దీనికి భిన్నంగా వ్యవహరించదనీ వీరి న్యాయవాది చెప్పారు.

పాఠశాల వాతావరణం ఉద్రిక్తంగా ఉన్నదంటూ, గవర్నర్ పంపిన సైన్యాల మూలంగా పాఠాలు సాగటం లేదని వీరు వాదించారు.

నీగ్రో న్యాయవాది వీరి వాదాన్ని ఖండిస్తూ, యీ ఉద్రిక్తత, ఆందోళనకు కారణం గవర్నర్ చర్యలు, సైన్యాలే నని అన్నారు.

అటార్నీ జనరల్‌తో ఐక్ మంతనాలు

వాషింగ్టన్, సెప్టెం 7: లిటిల్ రాక్ ఉన్నత పాఠశాలలో, నీగ్రో తెల్లజాతుల సహవిద్యాభ్యాసంపై ఏర్పడ్డ ప్రతిష్ఠంభనను పరిష్కరించేందుకు, ఫెడరల్ రాజ్యాంగం ప్రకారం తీసుకోవలసిన చర్యపై అధ్యక్షుడు శ్రీ ఐసెన్‌హోవర్, అటార్నీ జనరల్‌తో సంప్రదింపులు జరిపారు.

నీగ్రోలకు ప్రవేశంయిస్తూ పాఠశాల మండలి నిర్ణయం

లిటిల్ రాక్, సెప్టెంబరు 7: ఇక్కడి కేంద్ర ఉన్నత పాఠశాల పాలకమండలి రాత్రి ఒక ప్రకటనచేస్తూ, న్యాయస్థానం లోగడ ఇచ్చిన తీర్పుకు అనుగుణంగా, సోమవారంనాడు విద్యార్థులందరికీ పాఠశాలలో ప్రవేశం ఇవ్వటం జరుగుతుందని తెలియజేసింది.

మంత్రుల పర్యటన

హైదరాబాదు, సెప్టెంబరు 7: ప్రణాళికలశాఖ మంత్రి శ్రీ బద్దూరిపసవరాజు ఈ నెల 9 నుంచి కర్నూలు జిల్లాలో పర్యటిస్తారు. జాతీయ వికాస కార్యక్రమ కేంద్రాలనూ, సమాజాభివృద్ధి కార్యక్రమ కేంద్రాలనూ మంత్రి చూచి పంచాయతీ సభ్యులూ, సహకార సంఘాలూ తదితరుల సమావేశాలలో మంత్రి ప్రసంగిస్తారు. కర్నూలు జిల్లా శాసనసభ్యులను ఈ నెల 12 న కలుసుకొని మాట్లాడుతారు; 13 న ఇక్కడికి తిరిగి వస్తారు.

వరంగల్లు, పరకాల, మంచిర్యాలపాడు, కరీంనగరం, సిరిసిల్లలో పర్యటించి అంతరంగిక వ్యవహారాల శాఖమంత్రి ఈ నెల 9 న ఇక్కడికి వస్తారు.

మహబూబ్‌నగర్, గద్దలూరు, కంభం ఆలూరు ఎమ్మిగనూరు తదితర ప్రాంతాలలో పర్యటించి సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి శ్రీ డి. సంజీవయ్య ఈ నెల 14 న ఇక్కడికి వస్తారు.

న్యాయచట్టం, న్యాయస్థానాల పరిపాలనా నిర్వహణ వ్యవహారాలను చర్చించేందుకు ఈ నెల 18, 19 తేదీలలో ఢిల్లీలో జరుగనున్న వివిధ రాష్ట్రాల న్యాయశాఖమంత్రుల సమావేశంలో ఆంధ్రప్రదేశ్ న్యాయశాఖమంత్రి శ్రీ గ్రంధి వెంకటరెడ్డినాయుడు న్యాయశాఖ అదనపు కార్యదర్శి శ్రీ డి. సూర్యనారాయణ పాల్గొంటారు.

రేపల్లెపురపాలక ఎన్నికలకు వుత్తర్వు

రేపల్లె, సెప్టెంబరు 6: పురపాలక సంఘానికి ఎన్నికలు జరుపవలసిందిగా ప్రభుత్వ ఉత్తర్వుచేసింది. వార్డుల విభజన, ప్రత్యేక స్థానాల నిర్ధారణచేసింది.

పట్టణాభివృద్ధికి కృషిచేసే నిమిత్తం రాజకీయాలతో సంబంధం లేకుండా ఒక పౌరసమితిని ఏర్పాటుచేసేందుకు శ్రీ గోగినేని రామనాథం ఒక సమావేశాన్ని జరిపారు. శ్రీ చావలి శ్రీ కృష్ణయ్య అధ్యక్షత వహించారు. శ్రీయుతులు బలిజేపల్లి సుబ్రహ్మణ్యం, బి. వీరాంజనేయులు, యం. శ్రీరాములు, యస్. దుర్గయ్య, కె. భైరవస్వామి, పుపన్యసించారు.

పౌరసమితి ఏర్పాటుకు ఒక సంఘం నియమించారు. శ్రీ రామనాథం వందన మర్పించారు.

నెహ్రూను సాక్షిగా పిలవరు

అలహాబాదు, సెప్టెంబరు 7: శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి ఎన్నిక వివాదంలో, శ్రీ నెహ్రూను సాక్షిగా పిలవటానికి ఏకసభ్య ఎన్నిక న్యాయస్థానం నిరాకరించింది.

శ్రీ నెహ్రూ నివాసం అయిన ఢిల్లీలో యీ న్యాయస్థానానికి సంబంధించిన ప్రాంతంకొరకు గనుక, ప్రధానిని హాజరు పరచటం సాధ్యంకాదని న్యాయమూర్తి శ్రీ కె. కె. పెనర్జీ చెప్పారు.

ఉపాధ్యాయుల విచారవారం

కైకలూరు

శాసనసభ్యులు శ్రీ కె. అప్పారావును ప్రాథమికోపాధ్యాయులు కలుసుకుని తమ కోర్కెలు విన్నవించి నిరుద్యోగం సంభవించకుండా చూడాలని కోరారు. ఈ విషయమై తప్పక కృషిచేస్తామని, వచ్చే శాసనసభ సమావేశంలో గట్టిగా వాదిస్తామని శ్రీ అప్పారావు హామీ నిచ్చారు.

అవనిగడ్డ ఉపాధ్యాయులకు పార్లమెంటు సభ్యుడు శ్రీ యం. వి. కృష్ణారావు కూడా ఈవిధంగానే వాగ్దానం చేశారు.

నెమ్మలూరు

ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలు ధరించి పూర్తిగింపు చేశారు. కేంద్ర సూచనలు అమలుచేయాలని నివాదాలు చేశారు. కేంద్రమంత్రికి తంతి పంపారు.

ఏలూరు

విచారవార సందర్భంలో గతనెల 31 న శ్రీ కోర్ల బ్రహ్మయ్య అధ్యక్షతన పౌరసభ జరిగింది.

శ్రీ బి. వి. సుబ్బయ్య ప్రారంభం చేస్తూ విచారవారం జరపడానికి కారణాలు వివరించారు. అధ్యక్షులు మాట్లాడుతూ ఉపాధ్యాయుల స్థితిగతులు చక్కబరిచేందుకుకృషిచేస్తామన్నారు. శ్రీ సందూరి రామకృష్ణారావు ప్రభుత్వ వైఖరిని, నిర్లక్ష్యాన్ని విమర్శించారు. గ్రాంటు పాఠశాలల మేనేజర్లు కొందరు అనుసరిస్తున్న పద్ధతులవలన ఉపాధ్యాయులస్థితి మరీ అధ్వాన్నమవుతోందన్నారు. శ్రీ కోరి రామశర్మ పడిపంతుళ్ళ దుర్భరజీవితాలను వివరించారు. శ్రీ వడ్లపట్ల రామచంద్రయ్య శ్రీ చెన్నుపాటి లక్ష్మయ్య విద్యాస్థాయి పడిపోతున్నందుకు ఆందోళన వెలిబుచ్చారు. కేంద్ర సహాయం తీసుకొని రాష్ట్రప్రభుత్వ చర్యను నిరసించారు.

శ్రీ మల్లిపూడి రాజేశ్వరరావు మాట్లాడుతూ హాజరు సంఖ్య పెంపుదల దురుద్దేశంతో చేసిందిగాదని ఎక్కువ మంది పిల్లలను అక్షరాస్యులుగ జేయడమే అభిమతమని చెప్పారు. గ్రాంటు పాఠశాలల మేనేజర్ల చర్యలను నిరసించారు.

తీర్మానాలు ఆమోదించాక శ్రీ పి. నాగభూషణం వందన మర్పించారు.

గున్నేపల్లి

అమలాపురం తాలూకాలోని సుమారు 1000 మంది ప్రాథమికోపాధ్యాయులు విచారవారం జరుపుకున్నారు. నల్లబ్యాడీలతో పాఠశాలలకు వెళ్లారు. కేంద్రప్రభుత్వానికి తమ కోర్కెలు వివరిస్తూ తంతులు పంపారు.

బాపట్ల

ఉపాధ్యాయసంఘం శ్రీ కె. వరసింగరావు అధ్యక్షతన బహిరంగసభ జరిపింది. ఆదనపు కరవుబత్తెం ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులందరికీ మంజూరు చేయాలనీ, ప్రాథమికోపాధ్యాయులకు కేంద్ర సిఫార్సుల ప్రకారం వేతనాలిచ్చి, హాజరుసంఖ్య 20 కి తగ్గించాలని కోరుతూ తీర్మానాలు ఆమోదించారు.

పల్నాడు తాలూకా

పల్నాడుతాలూకా మాచర్ల, రొంటచింతల, గురజాల, దాచేపల్లి, పిడుగురాళ్ళ, జాలకల్లు, మాచవరం కేంద్ర ప్రాథమికోపాధ్యాయులు ఆగస్టు 25 నుండి 31 తేదీవరకు తమ కనీసకోర్కెలను తెలియజేసే అట్టముక్కలకు నల్ల బ్యాడీలు తగిలించి, వాటినిధరించి పాఠశాలల్లో విద్యాబోధన చేశారు. మాచర్ల, రొంటచింతల, పిడుగురాల కేంద్రాలలో కేంద్రవేతన సంఘ సిఫార్సులు అమలు జరపడానికి సరాసరి హాజరు 20 వరకు పగ్గించడానికి రాష్ట్ర ప్రభుత్వాన్ని ఒత్తిడిచేయవలసిందిగా కేంద్రప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానాలు పంపారు.

కవులూరు

ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలు ధరించి విచారవారం నిర్వహించారు. కేంద్రజీతాలు అమలుపరచాలని, హాజరు సంఖ్య తగ్గించాలని కోరుతూ విజయవాడ తాలూకా అంతటా 500 మంది విచారవారోత్సవంజరిపినట్లు తాలూకా ప్రాథమికోపాధ్యాయ సమాఖ్య కార్యదర్శి శ్రీ జి. నాగేశ్వరరావు వ్రాస్తున్నారు.

చింతలపూడి

శ్రీ చేతపూడి ఇజ్రాయిల్ అధ్యక్షతన ఉపాధ్యాయులు గతనెల 31 న సమావేశమైనారు. శ్రీయుతులు పి. జోసెఫ్, కె. శ్రీనివాసన్, డి. మైకేల్, జహబ్, గులామద్దీన్, యస్. యస్. యస్. రెడ్డి, బి. స్వామిదాసు, యన్. సుబ్బరాజు యం. యస్. రహిమాన్ ప్రసంగిస్తూ ఉపాధ్యాయుల కోర్కెలు బలపరిచారు. తీర్మానాలు ఆమోదించినతరువాత 21 మంది కేంద్ర విద్యామంత్రికి తంతులు పంపారు.

కృష్ణంపల్లె

బోర్డు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు గతనెల 31 న బహిరంగ సభ జరిపారు. శ్రీ తిరువీధి గురవయ్య శ్రేష్ఠి అధ్యక్షత వహించారు. ఉపాధ్యాయుల సాధక బాధకాలను ప్రభుత్వం గమనించాలని అధ్యక్షులు కోరారు. కోర్కెల తీర్మానాలు ఆమోదించాక కేంద్ర విద్యామంత్రికి తంతి పంపారు.

దక్షిణమండలం జీవిత భీమా కార్పొరేషను

మొదటిసంవత్సరం వ్యాపారాభివృద్ధి

మద్రాసు, సెప్టెంబరు 5: భారత జీవితభీమా కార్పొరేషను స్థాపితమై ఆగస్టు 31 న తేదీనాటికి ఒకసంవత్సరం పూర్తియింది. ప్రథమ సంవత్సరంలో జరిగిన అభివృద్ధిని సింహావలోకనం చేయటానికి యిది తిగిన తరుణం.

దక్షిణమండలం విభాగం, మద్రాసు, ఆంధ్రప్రదేశ్, మైసూరు, కేరళ మొదలైన నాలుగురాష్ట్రాలలో నూతన జీవిత భీమా వ్యాపారాన్ని నిర్వహించే బాధ్యతనవహించిఉన్నది.

ఈ దక్షిణమండలంలో 8 డివిజనల్ కార్యాలయాలు, హైదరాబాదు, మచిలీపట్నం, ఉడిపి, బెంగుళూరు, మద్రాసు, కోయంబత్తూరు, మధుర, తిరువనంతపురములలోను 43 బ్రాంచి ఆఫీసులు 22 సబ్‌ఆఫీసులు 54 జిల్లాలందు ఉంటున్నాయి. ఈ ప్రదేశమందు వెయ్యిమందికిపైగా ఇన్‌స్పెక్టరులు, 50 వేలకుమించి ఏజెంట్లు కార్పొరేషనుకు పనిచేస్తున్నారు,

1-9-1956 నుంచి 26-8-1957 వరకు 348864 దరఖాస్తులు రూ. 645200040 భీమా చేయటానికి అందినవి. అందులో రు 45,11,98,989 మొత్తాన్ని 1,66,618 భీమాపట్టా జారీచేయడమైనది. ఇప్పటికి జరిగిన కొత్తివ్యాపారం పోకడనుబట్టి ఈ సంవత్సరం దక్షిణ మండలానికి నిర్ణయమైన రు 75 కోట్ల గరిష్టవ్యాపారం పూర్తి అవుతుందనే విశ్వాసం కలుగుతోంది.

భీమావ్యాపారాన్ని తీవ్రంగా వృద్ధి చేయాలనే సంకల్పం భీమాసంస్థకు ముఖ్యంగా ఉండడంవల్ల అందుకు తగిన ఏజెంట్లను ఇన్‌స్పెక్టర్లను సరియైన మార్గంలో తర్ఫీదుచేయటానికి మద్రాసులో తరగతులు జరిగాయి. ఇతర ప్రాంతాలలోకూడా ఇదే ప్రకారం ఇన్‌స్పెక్టర్లకు తగు శిక్షణ యివ్వటానికి ఏర్పాట్లు జరుగుతున్నవి.

భీమావ్యాపారాభివృద్ధికి ప్రచారం ముఖ్యసాధనమైనందున భీమావిషయాలను తెలియజేసే త్రైమాసపత్రిక కొనుండా నెలనెలకు వార్తాలేఖల ప్రచురణలు జరుగుచున్నవి.

భీమా సందేశాన్ని మారుమూల గ్రామాలలో రైతులకు పారిశ్రామిక కార్మికులకు కూడా అందజేయటానికి జనతా పాలిసీ పథకం అమలుపరచడం జరిగింది ఈ పథకం ప్రస్తుతానికి మద్రాసు నగరం, కోయంబత్తూరు, హైదరాబాదు, కుంభకోణం, పాపనాశం, మాయవరం, షియాలి, కాకినాడ ప్రాంతాలలో ప్రయోగాత్మక పథకంగా అమలుజరుగుతోంది. దీనిని యింకా ఇతర ప్రాంతాలకు త్వరలో విస్తరించే ఆలోచన ఉన్నది.

ప్రజల పలురకాల భీమా అవసరాలను తృప్తిపరచే ఉద్దేశ్యంతో భీమా సంస్థ యిటీవల సమూహ భీమాపథకాన్ని మరుసటలకు తగిన పథకాన్ని అమలుపరచింది. భీమాపథకాల ప్రయోజనాన్ని జనబాహుళ్యంలో సాధ్యమైనంత ఎక్కువమందికి కలుగజేయాలని కార్పొరేషను ఉద్దేశమైనందున తక్కువ ఆరోగ్యం కలవారికి కూడా భీమా రక్షణ కల్పించటానికి భీమాసంస్థ చర్యలు తీసుకొంటున్నది.

సహకారసంస్థలకు ప్రజల ప్రోత్సాహం

మెహిదీ నవాజ్ విజ్ఞప్తి

వెంకటగిరి, సెప్టెంబరు 5: సామ్యవాదవ్యవస్థ నిర్మాణానికి దోహదం చేయగల సహకారసంస్థలను ప్రజలు విరివిగా ప్రోత్సహించాలని మంత్రి జహబ్ మెహిదీనవాజ్ నేటి సాయంకాలం వివిధసంస్థలు ఇచ్చిన స్వాగతానికి సమాధానమిస్తూ అన్నారు.

రాజమహల్‌లో జరిగినసమావేశానికి పురప్రముఖులు శ్రీయుతులు పి. వెంకటస్వామిరెడ్డి, కె. రాజగోపాలరావు, యం. తిరువెంగడం నాయుడు, భోగా వెంకటసుబ్బయ్య ప్రభృతులు వచ్చారు.

శ్రీ వెంకటస్వామిరెడ్డి స్వాగతమిచ్చారు. ప్రభుత్వాధ్వర్యాన గల నేత ఫ్యాక్టరీని ఇక్కడ జేపుంచాలని, చేనేత పారిశ్రామికులకు సత్వరమే గృహవసతి కలుగచేయాలని, నిమ్మతోటలు పెంచుతున్నవారికి ఎకరానికి రు 15 చాలవని, రు 100 ఇవ్వాలనీ నిమ్మపండ్ల సహకార సంఘంపు రైళ్ళలో పండ్ల ఎగుమతి విషయమై ప్రత్యేక సౌకర్యాలు కలుగజేయాలనీ కోరారు.

మంత్రి సమాధానమిస్తూ సామ్యవాద వ్యవస్థ నిర్మాణంలో సహకార సంస్థల పాత్ర వివరించారు. వాటికి ప్రజల ప్రోత్సాహం అత్యవసరమని చెప్పారు. ఇక్కడ సహకార సంఘాలు తృప్తికరంగా పని చేస్తున్నందుకు హర్షం వెలిబుచ్చుతూ వాటి తరపున తెలిపిన కోర్కెలను పరిశీలిస్తామన్నారు.

శ్రీ కె. సూర్యనారాయణ సహకార సంస్థలు ఎదుర్కొనే ఇబ్బందులు వివరించారు.

తరువాత సహకార క్రయవిక్రయశాలను మంత్రి సందర్శించారు. మంత్రికి, శ్రీ కుమారరాజాకు శ్రీ సత్యనారాయణ, శ్రీ కె. రాజగోపాలరావు, స్వాగత మిచ్చారు.

గ్రామీణబ్యాంకు, చేనేత సంఘం, పండ్ల ఉత్పత్తిదారుల సహకారసంఘం భవనాలను మంత్రి చూశారు. రాత్రికి గూడూరు వెళ్లారు. (స్వ. వి.)

రాష్ట్రవార్తలు

విజయవాడ

"గాంధీమీ కళానిలయం" సభ్యులు ఈ నెల 8 న సమావేశమైనారు. శ్రీ జి. యస్. రాజు కార్యదర్శిగా, శ్రీ బలుజిపాటి వెంకటేశ్వర్రావు అధ్యక్షులుగా, మంగం అప్పారావు, పల్లా పైడారావు, మజ్జి రాజిపాత్రుడుగారలు సభ్యులుగ ఎన్నికైనారు.

జనగాం

హిందీ ప్రేమీమండలి సమావేశం శ్రీ హర్కారే శ్రీనివాసరావు అధ్యక్షతన యీ నెల 2 న జరిగింది. శ్రీ గద్దపల్లి సత్యనారాయణరాజు హిందీ ప్రాముఖ్యాన్ని వివరిస్తూ అందరు హిందీ నేర్చుకొని వుండాలని కోరారు. శ్రీ రామకృష్ణరావు వందనమర్పించారు. ఉచిత హిందీ తరగతులకు ప్రారంభం జరిగింది.

చల్లపల్లి

తాలూకా యువజన సంఘ కార్యకర్తల సమావేశం యీ నెల 4 న జరిగింది. నవంబరు మొదటివారంలో వడకుదురు కేంద్రంలో తాలూకా యువజనుల ఆటలపోటీలు నిర్వహించాలని తీర్మానించారు.

బాపట్ల

ఎ. బి. యం. శిక్షణ పాఠశాల సాహితీసమితి నూతన కార్యవర్గ ఎన్నికలు జరిగినవి. అధ్యక్షులు-శ్రీ మద్దులూరి రామకృష్ణ కార్యదర్శి-శ్రీ జి. శామ్యూల్, సహాయ కార్యదర్శి-శ్రీ యం. జె. నరసింహారావు, విద్యార్థి నాయకుడు-శ్రీ పి. సాల్మన్.

ప్రజా నాట్యమండలి శ్రీ అంకినీడు అధ్యక్షతన సమావేశమై ఏకాంకిలు యీ నెలలో ప్రదర్శించాలని నిశ్చయించింది. శ్రీ నూతలపాటి హనుమంతరావు జరుగవలసివున్న కార్యక్రమం వివరించారు.

బీమవరం

డబ్ల్యు. జి. బి. కళాశాల విద్యార్థుల సంఘానికి శ్రీ ఎ. యఫ్. త్యాగరాజు ప్రారంభంచేశారు. శ్రీ ఇ. లక్ష్మీకాంతరావు అధ్యక్షతన వహించారు. శ్రీ వి. నరసరాజు స్వాగతమిచ్చారు. శ్రీ కె. సూర్యనారాయణ వందన మర్పించారు. విద్యార్థుల లలితకళా సమితి "అయితే గియితే" అనేనాటిక ప్రదర్శించారు.

కాకినాడ

రోటరీక్లబ్ సమావేశం శ్రీ కస్తూరి వెంకటచలం అధ్యక్షతను జరిగినది. గ్రామసేవికల కర్తవ్యాలగురించి శ్రీమతి వి. తులశమ్మ ప్రసంగించారు.

తొర్రేడు

శ్రీ కారుణ్యానంద విద్యాలయంలో యీ నెల 2 న శ్రీ హితార్థి అధ్యక్షతన కీ. శే. కృష్ణన్ స్మారకసభ జరిగింది. అధ్యక్షులు మాట్లాడుతూ కృష్ణన్ దాతృత్వాన్ని, కళాసేవను కీర్తించారు. సంతోషకరంగా ఆరోజు విద్యాలయం మూసివేశారు.

మహబూబాబాదు

ఇనుగుర్తి, జయ్యారం, గ్రామాల మత్స్య పారిశ్రామికుల సమావేశం ఇటీవల జరిగింది. శ్రీ గువ్వా పాపయ్య మాట్లాడుతూ మత్స్యసంపద తెలంగాణాలో అపారమని ప్రభుత్వం తగుశ్రద్ధ వహించి యీ పరిశ్రమాభివృద్ధికి కృషి చేయాలని, మత్స్య పారిశ్రామికుల సహకార సంఘాలకు తగుప్రోత్సాహం ఇవ్వాలని కోరారు. శ్రీ పాపయ్య, శ్రీ చుక్కల ఆశయ్య, 20 గ్రామాలు పర్యటించి పారిశ్రామికుల జీవన పరిస్థితులు తెలుసుకున్నారు.

చెట్టుపల్లి

స్వాతంత్ర్యోత్సవ సందర్భంలో శ్రీ బి. యస్. సుందరరావు అధ్యక్షతన సభ జరిగింది. కుమారి సావిత్రమ్మ శ్రీ కె. సత్యనారాయణ, శ్రీ సుంకర పైడయ్యనాయుడు, స్వాతంత్ర్య ఉత్సవ ప్రాముఖ్యం వివరించారు.

గుండుగొలను

పొదుపు ఉద్యమ ప్రచార సందర్భంలో రెవెన్యూబోర్డు సభ్యుడు శ్రీ కె. అనంతరామన్ అధ్యక్షతన సభ జరిగింది. ముందు శ్రీ అనంతరామన్, జిల్లాకలెక్టరు శ్రీ ప్రకాశరావు రెండు కొబ్బరి మొక్కలు నాటి పనుమహోత్సవానికి ప్రారంభం చేశారు. సభలో శ్రీ అనంతరామన్ మాట్లాడుతూ వృతుసంపద ప్రాముఖ్యం, వివరించారు. ప్రజలు పొదుపువుద్యమానికి చేయూతనివ్వాలని విజ్ఞప్తి చేశారు. శ్రీ భుజంగరావు శ్రీ ఉనికిలి వెంకట్రాజు ప్రసంగించారు. వినోద కార్యక్రమాలు జరిగినవి. గ్రామస్థులు రు 38 వేలు పొదుపుచేయడానికి వాగ్దానం చేశారు.

స్వాతంత్ర్యోత్సవ సందర్భంలో బియ్యపుమిల్లుల యజమానుల సంఘం రు వేల మంది పేదలకు అన్నదానం చేశారు.

పామర్రు

భారతీసమితి ఆధ్వర్యాన దువ్వూరి సూర్యనారాయణ స్మారకసభ జరిగింది. శ్రీ టి. వీరాంజనేయులు అధ్యక్షత వహించారు. బోర్డు ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయులుగ శ్రీ సూర్యనారాయణ ప్రదర్శించిన శక్తిసామర్థ్యాలను ప్రశంసిస్తూ కోగంటి దుర్గామల్లికార్జునరావు, తుర్లపాటి తిరుమలరావు, గారలు ప్రసంగించారు.

ఉపరాష్ట్రపతి శ్రీ రాధాకృష్ణన్ 70 జన్మదినోత్సవ సభ శ్రీ తుర్లపాటి తిరుమలరావు అధ్యక్షతన జరిగింది. శ్రీ టి. వీరాంజనేయులు, శ్రీ కోగంటి దుర్గా మల్లికార్జునరావు, మాట్లాడారు.

సన్నయ భారతానికి ప్రయోగ పదకోశం

విశాఖ రచయితల నిశ్చయం

విశాఖపట్నం, సెప్టెంబరు 4:— సన్నయ ప్రవాసిత భారతి భాగానికి సమగ్రమైన ప్రయోగపదకోశం తయారు చేయాలని నిర్ణయిస్తూ తగు కార్యప్రణాళిక రూపొందించే నిమిత్తం శ్రీయుతులు మల్లంపల్లి సోమశేఖరశర్మ, బొమ్మకంటి శ్రీనివాసాచార్యులు, కె. వి. ఆర్. నరసింహం, పురిపండా అప్పలస్వామి, భద్రిరాజు కృష్ణమూర్తి, కె. వి. ఆర్. నరసింహం, బొమ్మకంటి శ్రీనివాసాచార్యులు, రాచకొండ విశ్వనాథశాస్త్రి, ప్రభృతులు పాల్గొన్నారు.

నిఘంటువుల కొక్కని గ్రంథస్థ పదాలను, కేవలం వ్యావహారికంలోనే నిలచివున్న పదాలను ఎన్నిటినో సేకరించి శ్రీ మారేపల్లి రామచంద్రకవి తయారుచేసిన "నుడికడలి" అనే నిఘంటువు వ్రాతప్రతిని శ్రీ జయంతి సుబ్బారావు, శ్రీ పురిపండా అప్పలస్వామి గారల సహకారంతో రూపొందించి ప్రకటించాలని తీర్మానించారు. ఇందుకు ఉపసంఘం నియమించారు.

చిన్నకథలు వర్గీకరణ పట్టిక రూపొందించడానికి ఒక ఉపసంఘం, శాస్త్రీయమైన సాహిత్య విమర్శలకు ప్రాతిపదికి సూత్రాలు తయారు చేసేందుకు ఒక ఉపసంఘం నియమించారు.

శ్రీ యం. జి. కె. మూర్తి వందన మర్పించారు.

గౌళిగూడాలో 20 మంది జూదర్లఅరెస్టు

రు 160 స్వాధీనం

హైదరాబాదు, సెప్టెంబరు 7: గౌళిగూడాలోని ఒక జూదశాలపై పోలీసులు దాడిచేసి సత్తాజూదం ఆడుతున్న నేరానికి ఇరవైమందిని అరెస్టుచేసి రు. 160 లను, జూదం ఆడడానికివినియోగపడే చీట్లనూ స్వాధీనం చేసుకున్నారు.

ఆబిడ్ రోడ్డు ప్రక్కలనున్న కాళీ బాటలమీద సత్తాజూదం ఆడుతున్న నేరానికిఅక్కడిపోలీసులు నిన్న సాయంకాలం ముగుర్ని అరెస్టుచేసి రు 15 స్వాధీనం చేసుకున్నారు.

అరెస్టు చేసిన వారందరినీ నగర మేజస్ట్రేట్ న్యాయస్థానంలో హాజరు పెట్టారు.

జంట నగరాలలో ఈ జూదం ముమ్మరంగా ఉన్నదట. దీనికంతకూ ప్రధానుడైన ఒక వ్యక్తి గౌలిగూడా జూదగృహంపై పోలీసులు దాడిచేసినప్పుడు అక్కడే ఉన్నాడట. తీరా పోలీసులు అతనికోసం వెతికేప్పటికి పారిపోయినాడట. అతనికోసం పోలీసులు అన్వేషిస్తున్నారు.

దేశంలో మరమగ్గాల ఉత్పత్తి

పరిశీలకసంఘం ఏర్పాటు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 7: దేశంలోని మరమగ్గాల ఉత్పత్తినీ, నాణ్యాన్నీ, అమ్మకాన్నీ పరిశీలించేందుకు శ

'జనతా' రేడియోలు
భారతప్రభుత్వ ఆలోచన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 6: పారిశ్రామిక సంస్థలద్వారా, పాఠశాలల్లోనూ ఏర్పాటు చేయటానికిగాను 'జనతా' సమూహ రేడియోలను తయారు చేయడానికి ఒకపథకాన్ని భారతప్రభుత్వం పరిశీలిస్తున్నది.

అఖిలభారత రేడియో అను సంధాన సంఘంలో ఈ విషయాన్ని కేంద్ర సమాచారశాఖ కార్యనిర్వాహి శ్రీ ఆర్. కె. రామధ్యాని చెప్పారు.

అనుసంధానసంఘం చర్చించిన విషయాలలో చౌక రేడియోల ఉత్పత్తి, రేడియో పార్యం అరికట్టటానికి తీసుకోవలసిన చర్యలు, విక్రయ నియమాలు వున్నాయి. సమావేశానికి శ్రీ రామధ్యాని అధ్యక్షత వహించారు.

రేడియోల ఉత్పత్తిమీద్చి అంశము అవసరమైన ముడిపదార్థాలతో సహా పరిశీలించి ఆరువారాల్లోగా సమగ్రమైన నివేదికను తయారుచేయాలని రేడియో ఉత్పత్తిదార్లను సమావేశం కోరింది.

ఉత్పత్తిని పెంచి ధరతగ్గేటట్లు చూడాలని శ్రీ రామధ్యాని చెప్పారు.

సాదిక్‌చే నూతన పక్షం ఏర్పాటు

శ్రీనగర్, సెప్టెంబర్ 6: మాజీ కాశ్మీర్ మంత్రి శ్రీ జి. యమ్. సాదిక్ ప్రజాస్వామిక జాతీయ మహాసభ అనే పేరుతో ఒక నూతన పక్షాన్ని ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు. కాశ్మీర్ అధికార పక్షం అయిన జాతీయమహాసభలో వీరు తమ సభ్యత్వాలను వదులుకున్నారు.

పత్రికా విలేఖరుల సమావేశంలో ప్రసంగిస్తూ, జాతీయ మహాసభ నాయకులైనవారు వ్యక్తులు తదితర సుఖులతో అక్టోబర్‌లో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేశామనీ, యీ కొత్త పార్టీ నియమావళి అందులో రూపొందుతుందనీ శ్రీ సాదిక్ తెలియజేశారు.

రెండు రోజుల్లో, శాసనసభలో గూడా కొత్త పార్టీని ఏర్పాటు చేస్తామన్నారు.

తమ కొత్తపక్షం భారతదేశంలోని ప్రజాస్వామిక పక్షాలకు ఆలంబనగా ఉండదంటూ అయినా కమ్యూనిస్టు తత్వంతో నిమిత్తం లేకుండా ప్రజాస్వామిక సూత్రాలపై పనిచేస్తున్న భారతజాతీయ కాంగ్రెస్‌లాంటివారు తమకు మార్గదర్శకంగా ఉంటారని శ్రీ సాదిక్ అన్నారు.

భారతదేశం-కాశ్మీర్ సంబంధాలను పటిష్టంచేసేందు యీ ప్రజాస్వామిక పక్షం మతభేదాలు కృషిచేస్తూ, ఆర్థికపరిస్థితులను బాగుపరచేందుకు పాటుపడుతుందని వీరు తెలిపారు.

విద్యామంత్రుల సమావేశం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 6: ప్రాథమిక విద్యాభ్యాసం అయిన తరువాత సెకండరీ విద్యా విధానం యే స్వరూపంలో ఉండాలనే విషయము ప్రైమరీ పాఠశాలల అధ్యాపకులు, సాంఘిక విద్యా విషయక ఆర్థిక స్థితి వృద్ధి పరచడం గురించి సెప్టెంబరు 20, 21 వ తేదీలయందు యిక్కడ జరుగనున్న రాష్ట్రాల విద్యా మంత్రుల సమావేశంలో చర్చలు జరుగునని తెలుస్తున్నది.

ఎన్నికల తరువాత విద్యామంత్రుల సమావేశం రెండవసారి యిపుడు భారత ప్రభుత్వ విద్యామంత్రి మౌలానా అబ్దుల్‌కలాం ఆజాద్ ఏర్పాటుచేసి ఉన్నారు. ఆయనే సభకు అధ్యక్షత వహిస్తారు.

సాధన సంపత్తి తక్కువగా ఉండే కారణంవల్ల భారతదేశంలో ప్రాథమిక విద్యను సంపూర్ణంగా ప్రవేశపెట్టటానికి నిర్ణయించిన 10 ఏళ్ళ గడువును పొడిగించడం అవసరమా అనే విషయాన్నికూడా యీ సభ వారు ఆలోచిస్తారు.

ఆగ్రాకు ఫ్రెంచి విదేశాంగ మంత్రిరాక

ఆగ్రా, సెప్టెంబరు 7: ఫ్రెంచి విదేశాంగమంత్రి శ్రీ మారిస్ ఫోర్ ఈ రోజున తాజ్‌మహల్, ఫతేపూర్ సిక్రీ దర్శించారు.

భారతదేశాన్ని అభివృద్ధి పరచడానికి జరుగుతున్న కృషిని కొనియాడుతూ, ఈ కృషిలో భారతదేశానికి తోడ్పడాలని ఫ్రాన్స్ కోరుతున్నదని శ్రీ ఫోర్ పత్రికా విలేఖరులతో చెప్పారు. ప్రపంచంలో శాంతి నెలకొల్పే కృషిలో భారతదేశం ప్రధానమైన పాత్ర వహిస్తూ ఉండడమే కాక, ఫ్రాన్స్‌దేశంవలెనే శాంతి లక్ష్యాలకు కట్టుబడి ఉండడం దానికి కారణమని శ్రీ ఫోర్ వివరించారు.

కాంబేలో నూనెబావుల త్రవ్వకం

ఢేరాడూన్, సెప్టెంబరు 6: నూనె పరిశోధనసంస్థ యీ దినం కేంద్రమంత్రి శ్రీ కె. డి. మాలవ్యా అధ్యక్షతన సమావేశమై కాంబేలో నూనెబావులను తొలుచుపని వెంటనే ప్రారంభించాలని నిశ్చయించింది.

సోవియట్ యూనియన్ నుంచి రాగల మూడు త్రివ్వకం యంత్రాలలో ఒకదానిని బొంబాయినుంచి కాంబేకి యిందుకుగాను పంపటానికికూడా సమావేశంలో నిశ్చయించారు. రష్యన్ ఇంజనీరు శ్రీ జగ్రాఖియాంట్సు కాంబేలో నూనెబావులు త్రివ్వేపనిని తనిఖీ చేయగలందులకు యీ సంస్థ అంగీకరించింది.

మంగళఢాం నిర్మాణాన్ని సహించము
నెహ్రూ స్పష్టీకరణ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 7: పాక్ ఆక్రమిత కాశ్మీరులో మంగళఢాం నిర్మాణంవల్ల భారతదేశంపై తీవ్రమైన ఎలాంటి ప్రభావమూ ఉండదనీ, కాని దీని నిర్మాణానికి మనం ఎంతమాత్రం సహించేదిలేదనీ, ఈప్రాంతంలో ఢాంను నిర్మించడంవల్ల భారత భూభాగంలోని ప్రాంతానికి నష్టం కలుగుతోందనీ కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ విశేష వ్యవహారాల స్థాయీ సంఘ రహస్య సమావేశంలో ప్రధాని నెహ్రూ స్పష్టం చేసినట్లు తెలుస్తోంది. ఈ ఢాం నిర్మాణానికి అక్కడి స్థానిక ప్రజలే ఆందోళన చేస్తున్నారనీ, దీనిని ఆక్రమిత ప్రాంతంలో కట్టడానికి వీలు లేదనీ, ఇందువల్ల మనకు కొంతకాలం తరువాత నష్టం కలుగుతుందనీ కూడా ఆయన అన్నారు.

పాండవేరి బదిలీకి సంబంధించిన ఒప్పందాన్ని ఫ్రెంచి పార్లమెంటు ఈ సంవత్సరం ఆఖరులోగా ఆమోదించబోవునని కూడా ఈయన తెలిపారని తెలిసింది. ఫ్రెంచి విదేశాంగశాఖ కార్యదర్శి శ్రీ ఫారెతో నిన్న జరిపిన సంప్రదింపులను కూడా శ్రీ నెహ్రూ ప్రస్తావించారు.

హంగరీకి విమానాన్ను పంపేందుకు వైముఖ్యం

గోవా, ఆయుధవిసర్జన, భారత పాకిస్తాన్, భారత సింహళాల సంబంధాలపై ఈ సమావేశంలో చర్చజరిగిందని తెలుస్తోంది. ప్రస్తుత పరిస్థితులలో హంగరీకి సమితి తరఫున శ్రీ కృష్ణమీనన్‌ను పంపడం సమంజసం గా ఉండదని ఈ సమావేశంలోని సభ్యులు కొంతమంది అభిప్రాయపడుతున్నారని తెలుస్తోంది. శ్రీ మీనన్‌ను ప్రతిపాదనకు భారతప్రభుత్వం సుముఖంగా ఉండదని తెలుస్తోంది.

గోవా సమస్యపై శాంతియుత పరిష్కారాన్ని సాధించడమే తమ లక్ష్యమనీ, ఈ సమస్యను గురించి వీలు చిక్కిన సమయాలలో ప్రస్తావన తీసికొనివస్తామనీ కూడా శ్రీ నెహ్రూ చెప్పారని తెలిసింది. ఆయుధవిసర్జనతో జర్మనీ ఏకీకరణవంటి రాజకీయ సమస్యలను మేళవించ రాదన్నారు.

భారత, సింహళ సంబంధాలకు, సక్షిణాఫ్రికా భారతీయులకు సంబంధించిన ప్రశ్నలకు శ్రీ నెహ్రూ సమాధానం చెప్పారు. ఈ సమావేశంలో రక్షణశాఖా మంత్రి శ్రీ కృష్ణమీనన్ కూడా పాల్గొన్నారు.

కరోల్‌బాగ్‌లో ఆంధ్ర పాఠశాల

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 2: రక్షణ శాఖ కార్యదర్శి శ్రీ ఎ. పుల్లారెడ్డి నిన్న సాయంకాలం కరోల్‌బాగ్‌లో ఆంధ్ర ప్రాథమిక పాఠశాలకు ప్రారంభోత్సవంచేశారు. శ్రీమతి దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ అధ్యక్షతన వహించారు.

ఆంధ్ర సంఘం (కరోల్‌బాగ్ శాఖ) యీ పాఠశాలను ప్రారంభించడానికి చేసిన ప్రయత్నాలను వివరిస్తూ శ్రీమతి దుర్గాబాయ్ యీ సంఘ కార్యనిర్వాహక వర్గ శక్తి సామర్థ్యాలను మెచ్చుకున్నారు. ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడానికి ఒకరిద్దరు వ్యక్తుల ఉత్సాహం, శక్తి సరిపోదని, ఢిల్లీలోని ఆంధ్రులందరూ యీ విషయంలో సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

భావి భారత పౌరులను తీర్చిదిద్దే యిటువంటి సంస్థల విషయంలో స్త్రీలు కూడా శ్రద్ధ తీసుకుని తగిన సహాయం చేయాలని, ఆంధ్రులందరూ యీ సంస్థను వృద్ధిపొందించి వున్నత స్థితికి తీసుకొని రాగలరన్న నమ్మకం తనకు పూర్తిగా వున్నదని శ్రీమతి దేశ్‌ముఖ్ చెప్పారు.

పాఠశాల నివేదికను సమర్పిస్తూ ఆంధ్ర సంఘం (కరోల్‌బాగ్ శాఖ) అధ్యక్షులు శ్రీ చావలి హనుమంతరావు గత దసరా ఉత్సవాల సమయంలో తెనాలి ఓరియంటల్ పబ్లిషింగ్ కంపెనీ అధినేత శ్రీ ముదికొండ సుబ్రహ్మణ్యశర్మ వెయ్యి రూపాయలు విరాళి మిచ్చినదని మొదలు ఈనాటివరకు ఆంధ్ర సంఘం (కరోల్‌బాగ్ శాఖ) ఈ పాఠశాల స్థాపనకై చేసిన కృషిని విపులీకరించారు. అడుగడుగునా ఆంధ్ర విద్యాసంఘం ఈ ప్రయత్నంలో సహకరిస్తూ, పాఠశాల ప్రారంభించనిశ్చయించిన తర్వాత ఆ పాఠశాల నిర్వహణా బాధ్యత తనపరించి దానిని తమసంస్థలో ఒక భాగంగా అంగీకరించినందుకు కృతజ్ఞత తెలుపుకున్నారు. ఈ నాటివరకు ఎందరో పెద్దలు ఆర్థిక సహకారాన్ని అందిస్తామని మాటఇచ్చారనీ, అందులో ఇంచు మించుగా రెండువేల రూపాయలు వసూలయ్యాయనీ, ఇంకా 2000 వరకు వసూలు కావాలని తెలియజేశారు. దక్షిణామూర్తి వందన సమర్పణచేశారు. పాఠశాల పిల్లలు 'జనగణమన' గానం చేశారు.

పత్రికారచయితల సమాఖ్య అధ్యక్షుని ఎన్నిక

న్యూఢిల్లీ, సెప్టెంబరు 7: శ్రీ జె. పి. చతుర్వేది 1957-58 వ సంవత్సరానికి భారతీ పత్రికా రచయితల సమాఖ్య అధ్యక్షుడుగా ఎన్నికైనారని సమాఖ్య కార్యాలయం ప్రకటించింది.

హంగేరిలో పరిస్థితి పరిశీలన
పార్లమెంటు సభ్యులు ముగ్గురికిహంగేరిఆహ్వానం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 7: హంగేరిలోని పరిస్థితి పరిశీలించే నిమిత్తం రావలసినదని హంగేరి ప్రభుత్వం భారత పార్లమెంటు సభ్యులు ముగ్గురిని ఆహ్వానించినదని నేటిరాత్రి ఇక్కడ తెలిసినది.

ఈ దిగువ సూచించిన ముగ్గురినీ హంగేరి ఆహ్వానించినది. రాజ్యసభ స్వతంత్రసభ్యుడు శ్రీ హృదయనాథ్ కుంజ్రూ, లోక్‌సభ కాంగ్రెసు సభ్యుడు శ్రీ ఎన్. సి. కాస్లీవాల్, లోక్‌సభ ప్రజాసోషలిస్టు సభ్యుడు శ్రీ సి. సి. ఘోష్.

ఈ నెల 12 వ తేదీనుంచి లండన్‌లో జరుగనున్న అంతర పార్లమెంటరీ సంఘ సమావేశంలో ఈముగ్గురు భారత పార్లమెంటు ప్రతినిధులుగా పాల్గొనవలసినున్నారు. లండన్ సమావేశం సెప్టెంబరు 20 వ తేదిని సమాప్తమైనతరువాత వారు బుడాపెస్టుకు వెళ్ళుతారు.

శ్రీ కుంజ్రూ ఇదివరకే ఇక్కడి నుంచి లండన్‌కు బయలుదేరి వెళ్లారు.

శ్రీ కాస్లీవాల్ సోమవారం నాడు ఢిల్లీనుంచి బయలుదేరి వెళ్లుతారు. శ్రీ ఘోష్ ప్రస్తుతం కలకత్తాలోవున్నారు.

పార్లమెంటు సభ్యులు హంగేరి ప్రభుత్వంవద్దనుంచి వచ్చిన ఆహ్వానాన్ని ఈరోజున భారత ప్రధాని శ్రీ నెహ్రూకు తెలియపరచారని, దానిని అంగీకరించమని శ్రీ నెహ్రూ వారితో చెప్పారని తెలుస్తున్నది.

పెడ్యూలు కులాలకు ఆర్థిక సహాయం
విద్యార్థి వేతనాల రద్దు సాధ్యమని మంత్రి భావం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 7: షెడ్యూలు కులాలకు యిస్తున్న విద్యార్థి వేతనాలను రద్దుచేసి, వారి పరిస్థితి బాగుపరిచేందుకు కొంత ఆర్థిక సహాయం చేయటం మంచిదని భారత నిమ్నజాతి సమితి కార్యవర్గ సమావేశాన్ని ప్రారంభిస్తూ, రైల్వేమంత్రి శ్రీ జగజీవన్‌రామ్ తెలియజేశారు.

ఘనా మంత్రుల తిరుగు ప్రయాణం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 7: ఘనా ఆర్థికశాఖ మంత్రి శ్రీ జెఫేమా, విద్యాశాఖమంత్రి శ్రీ సి. టి. సైలాండర్ నాలుగు రోజులపాటు భారతదేశంలో గడిపి, నేటి సాయంకాలం ఇక్కడి నుంచి ఘనాకు బయలుదేరి వెళ్లారు.

ఘనా మంత్రులు ఆగ్రాకు వెళ్ళి, అక్కడి చరిత్రాత్మకమైన కట్టడాలు దర్శించి నేటి ఉదయం రాజధానికి తిరిగి వచ్చారు. వారు తరువాత ఇక్కడి అఖిలభారత రేడియో కేంద్రం కూడా దర్శించారు.

రాధాకృష్ణన్ ప్రయాణం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 8: చైనా, ఆగ్నేయాసియా రాజ్యాలలో పర్యటనకు ఉపరాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ ఈ రోజు ఉదయం ఇక్కడి నుండి విమానంలో బయలుదేరారు. కలకత్తాలో కొద్దిసేపు వుండి, బాంకాంకు, అక్కడినుండి సైగాన్‌కు వెడతారు. విమానాశ్రయంలో ప్రధాని నెహ్రూ, విద్యాశాఖ సహాయమంత్రి డాక్టర్ శ్రీమాలి, పౌర విమానశాఖ సహాయ మంత్రి హుమయూన్ కబీర్, దేశీయాంగశాఖ ఉపమంత్రి శ్రీమతి వయలెట్ అల్వా, రాజ్యసభ ఉపాధ్యక్షుడు శ్రీ కృష్ణమూర్తిరావు, బ్రిటిషు హైకమీషనర్ పార్లమెంటుసభ్యులు, అధికారులు, ఇతర ప్రముఖులు శ్రీ రాధాకృష్ణన్‌కు వీడ్కోలు ఇచ్చారు.

ఉపరాష్ట్రపతి తిరిగి ఢిల్లీకి అక్టోబరు 1 న వస్తారు.

పంచవర్ష ప్రణాళికపై లోక్‌సభ చర్చ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 7: పంచవర్ష ప్రణాళికపై లోక్‌సభలో ఈ నెల 18వ తేదీన చర్చజరుగుతుందని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ సిన్హా తెలిపారు. తేయాకు పంటను సురించి పరిశీలక సంఘం సమర్పించే నివేదికపైన, చర్చ సమస్యపైన వచ్చే వారం లో ఆహార జరుగుతుంది. కొయ్యూడి, కొయ్యూరు రైల్వేస్టేషన్‌లలోని మండుగుండు సామగ్రి ప్రేలుడుపై 11 న చర్చ సాగుతుంది.

బ్రిటన్‌లో భారత డెప్యూటి హైకమిషనర్

బొంబాయి, సెప్టెంబరు 7: భారత ప్రభుత్వ విదేశాంగ వ్యవహారాలశాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ ఎమ్. అజీం హుస్సేన్ నేటి ఉదయం ఇక్కడికి వచ్చారు. ఆయన బ్రిటన్‌లో భారత డెప్యూటి హైకమిషనర్ పదవి స్వీకరించే నిమిత్తం 'ఆసియా' నౌకలో సోమవారం ఇక్కడినుంచి లండన్‌కు బయలుదేరి వెళ్ళుతారు.

నేపాల్‌లో విమానయానానికి భారతసంస్థకులైసెన్సు

ఖట్మాండూ, సెప్టెంబరు 7: ఇండియన్ ఎయిర్ లైన్స్ కార్పొరేషన్ సంస్థకు, నేపాల్‌లో అన్ని మార్గాలలోను విమానాలు నడపటానికి అనుమతి (లైసెన్సు) లభించింది.

నేపాల్ ప్రభుత్వానికి, యీ సంస్థకు మధ్య యీ విధమైన ఒక ఒప్పందం కుదిరింది.

భారత్‌లో అమెరికా వ్యాపారస్తుల పెట్టుబడి
తగిన వాతావరణాన్ని సృష్టించాలని బంకర్ ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 7: భారతదేశంలో పెట్టుబడికిగల అవకాశాలను తెలియజేయమని తమను అనేకమంది అమెరికా వ్యాపారస్తులు కోరుతున్నారనీ, ఇక్కడ సమృద్ధిగల జనసంపద, తగిన గిరాకీ ఉండడంవల్ల అమెరికా పెట్టుబడి అధికంగా లభించే అవకాశం ఉన్నదనీ, ఐతే ఇందుకు తగిన వాతావరణాన్ని సృష్టించవలసిఉన్నదనీ ఇక్కడి అమెరికా రాయబారి శ్రీ బంకర్ తెలిపారు.

పార్లమెంటు సభ్యులక్లబ్ చేసిన సన్మానసభలో మాట్లాడుతూ శ్రీబంకర్ ఇలా అన్నారు.

"భారతదేశంలో సహజ సంపదకు, గిరాకీకి లోటులేదు. ఐతే ఇతర దేశాల పెట్టుబడిని ఆకర్షించే వాతావరణం మాత్రం అవసరంఉంది. ఈ వాతావరణాన్ని కలిగించేందుకు యీ డుమార్గాలున్నాయి. పెట్టుబడిదారులను తొలగించకుండా రక్షణ, రెండుచోట్ల ఒకే పన్నువిధింపు లేకపోవడం, పన్ను మినహాయింపులు."

దురాక్రమణకు పాక్ పూనుకుంటే...

పాకిస్తాన్, ఇతరదేశాలకు అమెరికా ఇస్తున్న సైనిక సహాయంవల్ల ఆదేశాలలోని ప్రజలు కమ్యూనిజంవైపు మొగ్గుతారని తాము విశ్వసించడంలేదన్నారు. పాకిస్తాన్‌తోసహా ఏదేశానికి సహాయం చేసినా, తాము సరఫరాచేసిన ఆయుధాలను దురాక్రమణకు వినియోగించరాదని హామీ తీసుకొన్నారనీ, ఈవిషయాన్ని పాకిస్తాన్‌కు 1954 లో ఐసెన్‌హోవర్ స్పష్టంచేశారనీ అన్నారు. భారతదేశంపై పాకిస్తాన్ దురాక్రమణ చేస్తే, తమ సహాయం ఉండదనీ, పైగా తాము భారతదేశంపక్కనే ఉంటామనీఅధ్యక్షుడు స్పష్టంచేశారన్నారు. వెనుకబడిన దేశాలకు ఆర్థికాభివృద్ధికి 1945 జూలై నుండి 1956 ఆఖరువరకూ అమెరికా సుమారు 27 వేల కోట్ల రూపాయల సహాయం చేసిందనీ, ఈమధ్య కమ్యూనిస్టు ప్రమాదంవల్ల సైనిక సహాయం ఈయవలసివచ్చిందనీ, భారతదేశానికి అమెరికా మొత్తం 137 కోట్ల రూపాయల సహాయం చేసిందని అన్నారు.

భారతదేశ ప్రసక్తి లేకపోతే అమెరికాకు కనుగొనే విషయమే లేకపోయేదనీ, అందువల్ల అమెరికా ఈదేశానికి ఋణపడివుందనీ శ్రీ బంకర్ కుస్వాగతం ఇస్తూ శ్రీ దాసప్ప అన్నారు. ఈవిషయంలో భారతదేశానికి అమెరికాకృతజ్ఞతను బంకర్ తెలిపారు.

గద్వాల తాలూకాకు అభివృద్ధి పథకం
పౌరసభ అభ్యర్థన

గద్వాల, సెప్టెంబరు 6: గద్వాల తాలూకాలో కనీసం ఒక్కటయినా జాతీయ విస్తరణకేంద్రం అమలుపరచాలని ప్రభుత్వానికి మొన్న జరిగిన పౌరసభ విజ్ఞప్తిచేసింది.

తాలూకా కాంగ్రెసు యీసభను ఏర్పాటుచేసింది. శ్రీ టి. నాగప్ప అధ్యక్షత వహించారు.

అధ్యక్షులు మాట్లాడుతూ సమయం కాని సమయంలో తెక్కాపీతదితర రుణాల వసూళ్ళకు పూనుకున్న ప్రభుత్వ చర్యను విమర్శించారు. తాలూకా అభివృద్ధికి ప్రజలు ఐక్యంగా సూచనలుచేసే ప్రభుత్వంపై వత్తిడి తేవాలని కోరారు.

శ్రీ ఇ. జి. కె. లక్ష్మీకాంతరావు ప్రసంగిస్తూ కన్నడ ప్రాంతం నుంచి విడివడిన గద్వాల తాలూకాకు ఇకనైనా జాతీయ విస్తరణ కేంద్రం ఒకటి మంజూరు చేయాలని కోరారు.

శ్రీ పి. బి. నాయుడు మాట్లాడుతూ తాలూకాలో వైద్య, రవాణా, సాంకర్యాల అభివృద్ధికి విస్తరణ కేంద్రం ఎంతో అవసరమన్నారు. శ్రీ కె. వారిజేంద్రుడు ఉపన్యసిస్తూ ప్రజలు హక్కులతోపాటు బాధ్యతలు కూడా గుర్తుంచుకోవాలని ప్రభుత్వ ప్రణాళికలతో సహకరించి దారిద్ర్యాన్ని, నిరక్షరాస్యతను నిర్మూలించాలని కోరారు.

శ్రీ పాగా పుల్లారెడ్డి ప్రసంగిస్తూ గద్వాల తాలూకా సమస్యలు ప్రస్తావించారు. మైనూరులో చేరిన అనేక తెనుగు ప్రాంతాలు తిరిగి ఆంధ్రలో కలవడానికి కృషి సాగాలని కోరారు. గద్వాల ఉన్నత పాఠశాల భవనం చాలడంలేదని ఇంకొక పాఠశాల నిర్మాణం అవసరమనీ, బాలికా పాఠశాల కూడా ఏర్పాటు కావాలనీ సూచించారు. తొళ్ళ పరిశ్రమ, కుమ్మరి పరిశ్రమ, తాలూకాలో అభివృద్ధి చెందవలసి వున్నవనీ, వీటికి సంఘాలు స్థాపించుకుని ప్రభుత్వ సహాయం పొందాలని కోరారు.

శ్రీ బి. నాగప్ప, జనాబ్ మహమ్మద్ ఉస్మాన్, ప్రసంగించారు. తరువాత తీర్మానం ఆమోదించారు.

(స్వ. వి.)

అల్జీరియాకు కొత్త చట్టం
ఫ్రెంచి ప్రధాని వివరణ

ఛానియక్-లఫాయత్, సెప్టెంబరు 7: అల్జీరియా విషయంలో చేయనున్న కొత్తచట్టం ఉదారమైన పరిష్కార మార్గం సూచిస్తుందని ఫ్రెంచి ప్రధాని మాలిస్ బూర్జెస్ మనూరీ నేడిక్కడ ప్రకటించారు.

అమెరికా విప్లవంలో ప్రధానపాత్ర నిర్వహించిన ఫ్రెంచి యోధుడు మార్క్విస్ డీ లఫాయత్ జన్మదిన ద్వితీయ శతవార్షికోత్సవ సందర్భంలో ప్రసంగిస్తూ ప్రధాని పైవిధంగా చెప్పారు. ఇది జనరల్ లఫాయత్ జన్మస్థలం.

త్వరలో పార్లమెంటులో ప్రవేశపెట్టనున్న ఈ చట్టం అల్జీరియాలో వయోజన ఓటింగు హక్కు ప్రాతిపదికగా ప్రాంతీయ శాసనసభలు ఏర్పడడానికి అవకాశం కల్పిస్తుందని. అల్జీరియాలోని రెండు జాతులవారి ప్రాతినిధ్యానికి రక్షణకూడా కల్పిస్తుంది.' "అల్జీరియాలో ప్రజాస్వామ్య వ్యవస్థ నెలకొల్పడము, ఫ్రెంచి రిపబ్లిక్ లో అంతర్భాగంగా అల్జీరియాఅభివృద్ధిచెందడానికిఅవకాశంకల్పించడము ప్రధానం" అని శ్రీ బూర్జెస్‌మనూరీ చెప్పారు.

అల్జీరియాలో కేంద్ర అధికారవ్యవస్థ ఉండాలా అన్న విషయమై ఫ్రెంచి రాజకీయపక్షాల నాయకులమధ్య భేదాభిప్రాయాలు ఉన్నవి.

పశ్చిమాసియాలో అమెరికా పూనిక
అధ్యక్షుడుఐసెన్‌హోవర్ ప్రకటన

వాషింగ్టన్, సెప్టెంబరు 7: కమ్యూనిస్టులదురాక్రమణనుంచి, కమ్యూనిస్టుల ప్రోద్బలంతో జరిగే తిరుగుబాట్లనుంచి మధ్యప్రాచ్యాన్ని రక్షించాలనే సంకల్పంతోఉన్నట్లు అమెరికా సంయుక్త రాష్ట్రాల అధ్యక్షుడు శ్రీ ఐసెన్‌హోవర్ ఈరోజున పునరుద్ఘాటించారు. శ్రీ ఐక్, విదేశాంగ మంత్రి శ్రీ జాన్ ఫాస్టర్ డలెస్ రెండుగంటలసేపు చర్చలు జరిపినతరువాత శ్రీ ఐక్ చేసిన ప్రకటనను విదేశాంగమంత్రి పత్రికలకు విడుదలచేశారు.

అంతర్జాతీయ కమ్యూనిస్టులు సిరియాకు పురెక్కించి పొరుగుదేశాలపై దురాక్రమణకు పూనుకొనేటట్లు చేయరని, ఇటీవలిసంఘటనలవల్ల పొరుగుదేశాలకు కలిగిన ఆందోళన తొలగించడానికి సిరియాప్రజలు కృషిచేస్తారని ఆశిస్తున్నట్లు శ్రీ ఐక్ ప్రకటించారు.

సిరియాలో సోవియెట్ ప్రాబల్యం అధికం అవుతున్నందుకు మధ్యప్రాచ్య దేశాలు ఆందోళన చెందుతున్నవని విదేశాంగశాఖ మధ్యప్రాచ్య వ్యవహారాల నిపుణుడు శ్రీ లాయ్ హెండర్సన్ అధ్యక్షునికి నివేదించారు. సిరియాకు రష్యా సరఫరాచేస్తున్న ఆయుధసామగ్రి సిరియా రక్షణఅవసరాలకు మించివున్నవని శ్రీ హెండర్సన్ తెలియపరచారు.

100 కోట్ల డాలర్ల ఋణ సేకరణకు భారత్ ప్రయత్నం

న్యూయార్క్, సెప్టెంబర్ 8: రాబోయే 3 సంవత్సరాలలో పశ్చిమ దేశాలనుంచి 100 కోట్ల డాలర్ల ఋణం సేకరించడానికి భారతప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని 'న్యూయార్క్ టైమ్స్' పత్రిక ఈరోజున ప్రకటించినది.

వాషింగ్టన్‌లోవున్న ఈపత్రికా విలేఖరి అక్కడి భారతప్రభుత్వ అధికారులు సెలవిధంగా చెప్పారని వ్రాశారు.

అమెరికా సంయుక్తరాష్ట్రాలనుంచి 50, 60 కోట్ల డాలర్లు, తతిమ్మా మొత్తం బ్రిటన్ నుంచి, ప్రపంచ బ్యాంకునుంచి, ఇతర బ్యాంకులనుంచి ఋణం తీసుకోవాలని భారతప్రభుత్వం కోరుతున్నట్లు విలేఖరి తెలియపరచారు.

వాషింగ్టన్‌లోవున్న ఈపత్రికా విలేఖరి అక్కడి భారతప్రభుత్వ అధికారులు సెలవిధంగా చెప్పారని వ్రాశారు.

అమెరికా సంయుక్తరాష్ట్రాలనుంచి 50, 60 కోట్ల డాలర్లు, తతిమ్మా మొత్తం బ్రిటన్ నుంచి, ప్రపంచ బ్యాంకునుంచి, ఇతర బ్యాంకులనుంచి ఋణం తీసుకోవాలని భారతప్రభుత్వం కోరుతున్నట్లు విలేఖరి తెలియపరచారు.

ఖమ్మం కళాశాల భవనానికి డబ్బు
స్థలం అమ్మడానికి పురపాలకులకు అనుమతి

హైదరాబాదు, సెప్టెంబరు 8: ఖమ్మం పురపాలకసంఘానికి చెందిన స్థలాన్ని అమ్మి ఆవిధంగా వచ్చే రు 60 వేలనూ ఖమ్మం కళాశాల భవననిర్మాణానికి పురపాలకసంఘం నర్దుబాటు చేయడానికి ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. స్థానిక పరిపాలనాశాఖమంత్రి శ్రీ కొసు బ్రహ్మానందరెడ్డి ఈ సంగతి చెప్పారు. అయితే కళాశాల పాలక వర్గంకూడా భవననిర్మాణానికి ఇంకో రు 60 వేలు సమకూర్చవలసి ఉంటుందని కూడా మంత్రి చెప్పారు.

భారత పారిశ్రామిక అభివృద్ధి
మొరార్జీ ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 7: దేశం యొక్క పారిశ్రామికఅభివృద్ధి సర్వతోముఖంగా కొనసాగటంలో కాబోయే ప్రభుత్వ వ్యాపారరంగాలు రెండూ పరస్పరం అభివృద్ధి సాధించేందుకు, ఈ రెండురంగాలు అనుబంధం మాత్రమే గాకుండా, ఆవిధంగా కృషిచేయటం అవసరమని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రి శ్రీ మొరార్జీదేశాయ్ చెప్పారు.

ప్రభుత్వరంగంలోని పారిశ్రామిక పథకాల సామరస్యవంతం తొలి పదేళ్ళాన్ని ప్రారంభిస్తూ, శ్రీ దేశాయ్ పైవిధంగా సూచించారు.

ఈ రంగంలోని వివిధ పరిశ్రమలలో ఎదురౌతున్న సమస్యలను పరిశీలించటానికిగాను ప్రభుత్వం యీసంఘాన్ని ఏర్పాటుచేసింది.

భారత ఆర్థికాభివృద్ధి శీఘ్రంగా జరగడానికి యీ రెండురంగాలకు సమాన ప్రాముఖ్యం ఉన్నదంటూ శ్రీ దేశాయ్ ఇంకా ఈవిధంగా అన్నారు.

ప్రస్తుతం, యంత్రసామగ్రి, భారీ యంత్రాలను దిగుమతిచేయటం జరుగుచున్నది. వీటిక్రింద ఏటా, రు 135 కోట్లు ఖర్చు అవుతున్నది. రెండవ ప్రణాళిక అంతానికి యీ యంత్రాల ఆవశ్యకత అధికం అవుతుందనీ, అప్పుడు వీటికి ఏటా రు 250 నుంచి 300 కోట్ల వరకు వినియోగించవలసి ఉంటుందనీ భావిస్తున్నాము.

ఈ 10 సంవత్సరాలనుంచి భారత పారిశ్రామిక విధానాన్ని ఎంతో చాకచక్యంగా నిర్వహిస్తున్నందువల్ల, సంవత్సరానికి రు 35 కోట్ల విలువగల పెద్ద యంత్రాలు, తదితర యంత్రసామగ్రి ఉత్పత్తి అవుతున్నది. అదిలో యీ ఉత్పత్తి అసలు శూన్యమనే చెప్పవలసి ఉంటుంది.

ఇంత అభివృద్ధి సాధించినప్పటికీ, దేశీయ అవసరాలకు, ఉత్పత్తి అవుతున్న యంత్రాలకు మధ్య అంతరం అలాగే ఉన్నది. ఉక్కు యంత్రాగారాల్లాంటి పెద్ద పెద్ద పథకాలను ప్రభుత్వం నెలకొల్పటంవల్ల, విదేశీ ద్రవ్యం పొదుపు కావటం అలా ఉండగా, వాటి ఉత్పత్తి వ్యాపారరంగంలోని పరిశ్రమలు త్వరితంగాను, అత్యుత్తమంగాను రూపొందటానికి దోహదం కల్పిస్తుంది.

రెండవ ప్రణాళికలో కొత్తగా 15, 20 పరిశ్రమల చేర్పు

తరువాతి, ప్రభుత్వరంగంలోని పరిశ్రమలు ఎదుర్కొంటున్న ప్రత్యేక సమస్యలను ఉదాహరిస్తూ, యిప్పటున్న యీ తొమ్మిది పరిశ్రమలకు రెండవ ప్రణాళికలో కొత్తగా 15, 20 పరిశ్రమలను చేర్చటం జరుగుతుందని శ్రీ దేశాయ్ వెల్లడించారు. వీటిలో ఎరువుల ఫ్యాక్టరీలు, యంత్ర నిర్మాణ కర్మాగారం, కార్బానా, భారీయంత్ర పరికరాల కర్మాగారం త్రివ్వకపు యంత్ర నిర్మాణసంస్థ, అ

సామర్లకోటకు మంచినీటి సరఫరా

పురపాలక సంఘ కమీషనర్ అభ్యర్థన

సామర్లకోట, సెప్టెంబరు 5: కాకినాడ, పెద్దాపురం పట్టణాలకు కావలసిన మంచినీటిని సరఫరా చేసేందుకు, ఇక్కడ రిజర్వాయర్ నిర్మించినందున ఈ పట్టణంలోకూడా స్యామేనంతో తొందరలో మంచినీటి సరఫరా పథకాన్ని అమలు జరపాలని పురపాలక సంఘ కమీషనర్ శ్రీ పి. వి. శంకరరావు ప్రభుత్వాన్ని అర్థించారు.

పట్టణంలో ఒక సిమెంటు రోడ్డు వేయటానికి రోడుకు పై విధించిన సెస్సు నిధిలోంచి రెండు లక్షల రూపాయిలు మంజూరు చేయించాలనికూడా ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

గత పంచవత్సరం పురపాలక సంఘానికి యా. 68453 ప్రారంభిలవ్య ఉన్నది. ఇందులో ప్రభుత్వం ఋణంక్రింద ఇచ్చిన మొత్తం కూడా చేరింది. సంవత్సరంలో పన్నుల వల్ల రు 91992 ఆదాయం రాగా రు. 88,489 ఖర్చులయ్యాయి. క్రొత్తపన్ను విధానాలమూలంగా పురపాలక సంఘానికి ఇకమీదట రు 2,25,000 ఆదాయం వస్తుంది. ఇదికాక ఆస్తిమీద నిధి చేసన్న అదనపుపన్నువల్ల మరికొంత ఆదాయం లభిస్తుంది.

నూతన సంవత్సరంలో బస్ స్టాండ్ నిర్మాణానికి రు 7 వేలు, పురపాలక సంఘ కార్యాలయం అదనపు భవన నిర్మాణానికి రు 10 వేలు, పారిశుధ్య అభివృద్ధికి రు 54 వేలు, ప్రాథమిక విద్యకు రు 28 వేలు కేటాయించారు. రు 40 వేల వ్యయంతో మెటల్ రోడ్లు వేసేందుకు అంచనాలు తయారయ్యాయి. పని త్వరలో ప్రారంభమవుతుంది. స్వ. వి.

విశాఖపట్నం, రాజమండ్రి, బెజవాడ, గుంటూరు, నెల్లూరు, మద్రాసు, బెంగుళూరు, మైసూరు, హైదరాబాదు పిలుపు నను సరించిరాక!

కవిరాజ్ పండిత దుర్గాదత్త శర్మ. వైద్య వాచస్పతి ప్రపంచ ప్రఖ్యాత "నవరత్నకల్ప" కనిపెట్టినవారు మీ వాదం తీర్చుటకు వచ్చేవెడరు.

కాకినాడ ప్రతినెల 10 మ॥ 2 నుండి 7 వరకు గ్రీన్ రూంస్ హోటలు ఫోన్ : 882.

రాజమండ్రి ప్రతినెల 11-వ ఉ॥7-30 నుండి సా॥ 5 వరకు శాంతి నివాస్ ఫోన్ : 22-A

బెజవాడ ప్రతినెల 12 వెల్కం హోటల్, సుమతి బిల్డింగ్, గాంధినగర్ ఫోన్: 286

గుంటూరు ప్రతినెల 13, ఉదివి శ్రీ కృష్ణ భవన్, వేషా రోడ్డు, ఫోన్: 181

నెల్లూరు ప్రతినెల 14 ఉ॥7-30 నుండి 12-30 హోటల్ అజంతా ట్రంక్ రోడ్, ఫోన్: 100

మదరాసు ప్రతినెల 14 సా॥; 15 ఉ॥ సా॥ అంబాసిడర్ హోటల్, 151 మౌంట్ రోడ్, ఫోన్: 84291.

బెంగుళూరు : 16 ఉ॥ సా॥ 25 సా॥ 26 ఉ॥ సా॥ మద్రాసు ఉడ్‌లాండ్ హోటల్ - సంపంగిటాంక్ రోడ్, ఫోన్ : 2161.

మైసూరు : 17 ఉ॥ 7-30 సా॥ 5. ఇంద్రభవన్ హోటల్, ధన్వంతరి రోడ్, ఫోన్. 590.

హైదరాబాదు ప్రతి నెల 27 తేది ఉ॥ 9 నుండి 12-30 సా॥ 4 నుండి 7-30 తాజ్‌మహల్ హోటల్, కింగ్‌కోఠీరోడ్ ఫోన్:5591.

సంప్రదింపు వేళలు ఉ॥ 7-30 నుండి 12-30 సా॥ 4 నుండి 7-30.

పై వేళల గమనించి విలువైన వైద్య సలహా పొందుడు. వేళలు తప్పకుండుటకు వీరు విమానంలో వెళ్లుదురు.

"నవరత్న కల్ప వాడండి"

వజ్రాలు, మాణిక్యాలు, ముత్యాలు, పగడాలు, పచ్చలు, గోమేధికములు, నీలమణులువగైరా తొమ్మిది విలువగల రాళ్లు కలిసినది.

అన్ని విధములైన దీర్ఘవ్యాధులు, మొండి వ్యాధులు నివారణకు, ఆరోగ్యము సుచేకూర్చు ఆదర్శ ఔషధము ఇది ఒక్కటే.

అడ్రసుకు ఉచిత లిటరేచరుకు :

NAVRATNA KALPA PHARMACY
Jullundur City (India)
Grams: "Navratna"

15-9-57 తో ఆఖరు

నేడు 2 ఆటలు

సా॥ 6; రా॥ 10 గంటలకు.

శని, ఆదివారములు మ్యాటినీ మ॥ 2-30కి

కమలా త్రీ రింగ్ సర్కస్

ఎస్.ఐ.ఎ.ఎ. గ్రౌండ్, మద్రాస్

ఉ॥ 9 నుండి మ॥ 12 వరకు గ్యాలరీ తప్ప అన్నితరగతులకు అడ్వాన్సు బుకింగుగలదు.

ఫోన్ : 2078.

Printed and Published for Nageswara Rao Estate (private) Ltd., by S. Radhakrishna at the Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras-1. Editor S. Sambhuprasad.

మధ్యరకం రేవుగా కాకినాడ అభివృద్ధి

బందరు రేవు పునఃపరిశీలన: జాతీయ రేవుల మండలి ఆమోదం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, సెప్టెంబరు 7: విశాఖపట్టణం రేవులో రద్దీ తగ్గించేందుకు కాకినాడను మధ్యరకం రేవుగా అభివృద్ధి చేసేందుకు తాను యోచిస్తున్నట్లు ఆంధ్ర ప్రభుత్వం చెప్తోంది.

కాకినాడ రేవులో సరుకులు దింపడానికి కలపతో కట్టిన జట్టీలలో పాడైపోయిన వాటి మరమ్మత్తుకు, కొత్తవాటిని నిర్మించడానికి, ప్రభుత్వ పంచవర్ష ప్రణాళికలో 2 లక్షలు కేటాయించారు. ఆ పని రెండవ ప్రణాళికలో కూడా, చిన్న రేవుల అభివృద్ధి కార్యక్రమం క్రింద జరుగుతోంది. కాకినాడ రేవు అభివృద్ధికి సంబంధించిన ఈ పనిని 1954 లో జాతీయ రేవుల మండలి ఆమోదించింది. తరువాత సామాన దింపడానికి, ఎక్కించడానికి మరో వార్ఫ్ రు 50 వేలతో కట్టాలని నిర్ణయించారు. మొత్తాన్ని 2½ లక్షలకు పెంచారు. ఈ మొత్తం పెంచడాన్ని కూడా 1955 జనవరిలో జాతీయ రేవుల మండలి ఆమోదించింది. సిమెంటు ఇనుము ధర పెరగడంవల్ల, ఉత్తరపున పున రేవులో అదనంగా ఇంకో వార్ఫ్ నిర్మించాలనుకొన్నందువల్ల ఈ పథకాన్ని మళ్ళీ సవరించారు. రేవులో 3 లక్షల 60 వేల ఖర్చుతో మొత్తం ఐదువార్ఫులను నిర్మించడానికి, ఈ సంవత్సరం ఫిబ్రవరిలో రాష్ట్రప్రభుత్వం మంజూరు ఇచ్చింది. రేవులో వ్యాపారం బాగా పెరిగినందున, పడవల కొల్వ నెంబరు మరో రెండువార్ఫులు కట్టాలనిఆలోచనఉంది. దీనికి మరో 170 వేలరూపాయల ఖర్చు అవుతుంది. ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో, ఆంగ్లంలో చిన్న రేవులకు కేటాయించిన 28 లక్షలనుంచీ దీని ఇందుకు ఖర్చు చేస్తారు.

చిన్న రేవుల కోసమని, 1 కోటి 90 లక్షల ఖర్చుతో త్రివ్వకం యంత్రాలు, ఇంకా ఇతర సామాగ్రికొని ఉన్నుడిగా ఉంచాలని, జాతీయ రేవుల మండలి, ప్రవీణుల సంఘం చేసిన సూచన ఆమోదించారు. మండలి సమావేశం క్రిందటినెల కొచ్చిలో జరిగింది.

మచిలీపట్నం రేవు

1957-58 లో మచిలీపట్నం రేవును మళ్ళీ పర్యే చేయించడానికి జాతీయ రేవుల మండలి ఆమోదించింది. తూర్పు కోస్తాలో నౌకల రాక పోకలకు చాలా అవరోధాలు కలుగుతున్నట్లు అనేక ఫిర్యాదులు వచ్చాయనీ, గోదావరి నదీ ముఖాన్నీ, మచిలీపట్నం రేవును మళ్ళీ పర్యే చేయించడం అవసరమని ఆంధ్రప్రదేశ్ రేవుల ఉద్యోగి ఈ మండలికి ఒక నివేదిక సమర్పించారు. మచిలీపట్నం రేవులోని కలప ప్రయాణపు సూరాలు తెలియేయ్యాటు చాలా పురాతనకాలం నాటివనీ, ఈ కాలానికి పనికిరావనీ, దీప స్తంభం కూడా ప్లానులో సరిగ్గా చూపలేదని ఈ ఉద్యోగి వివరించారు. గోదావరి నదీ ముఖం కూడా ప్లానులో చూపినట్లుగా లేదన్నారు. మచిలీపట్నం రేవునుంచి యేటా 8 లక్షల టన్నులదాకా వ్యాపారం జరుగుతోందని, నర్సాపురంకూడా క్రమేపీ ప్రాముఖ్యంలోనికి వస్తుందనీ, కాబట్టి యీ రేవు ప్రాంతాలను మళ్ళీ పర్యే చేయించడం అవసరమని చెప్పారు. ఈ సంవత్సరం పర్యే కార్యక్రమాలలో మచిలీపట్నం రేవును చేర్చడానికి, రేవుల మండలి అంగీకరించింది.

వజీరా కాండ్రేగుల మధ్య స్టీమర్లు నడపాలనీ, వీటిని చిన్న రేవులలో ఆపుతూఉండాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సూచించింది. చిన్న రేవులను, నౌకా వ్యాపారాభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని ఈ సూచన చేసింది. ఒరిస్సా, కేరళ ప్రభుత్వాలు ఈ సూచన బలపర్చాయి. ప్రతిరేవులోను కనీసం 500 టన్నుల సరుకైనా ఉంటేగాని స్టీమర్లు నడపడం సాధ్యం కాదనిఇదివరలో కేంద్రప్రభుత్వం ఈ సూచనకు ఒప్పుకోలేదు. కాని, రెలు సముద్ర రవాణాల సమన్వయ సంఘం యీ స్టీమరు సర్వీసు నిర్వహించడం సాధ్యమనీ, మొదట్లో పెద్దరేవులలో ఆపుతూ, క్రమేణ చిన్న రేవులలో కూడా ఆపవచ్చని సిఫార్సు చేసింది.

ఇప్పుడీ సూచనను మళ్ళీ భారత ప్రభుత్వం ఆలోచిస్తోంది. మూడవ పంచవర్ష ప్రణాళికలో వివిధ రాష్ట్రాల అవసరాలేమిటో తేల్చడానికి, రేవుల మండలి ఒక ఉపసంఘాన్ని నియమించింది. ఈ ఉపసంఘంలో ఆంధ్రప్రభుత్వం తరఫున, రాష్ట్ర రేవుల అధికారి ప్రతినిధిగా ఉంటారని తెలుస్తున్నది.

అగ్రకులాల తగాదాల విషయమై కుదిరిన రాజీపరతుల అమలు గురించి దేవాదాయశాఖ, మంత్రి, కమీషనరు డిప్యూటీ కమీషనరులతో చర్చించడానికి హైదరాబాదులో యీ నెల13వ తేదీన మలయ గవనంలో అగ్రకుల సంఘాల ప్రతినిధులంతా సమావేశం కావాలని రాష్ట్ర ఆర్యక కాంగ్రెసు కార్యదర్శి శ్రీ దీవి రంగనాథాచార్యులు తెలుపుతున్నారు.

కడపడా అణుశక్తి సంస్థ సహాయంతో అడయారులో నెలకొల్పిన పుట్టకురుపు చికిత్సా యంత్రానికి డా॥ లక్ష్మణస్వామి మొదలియారు ప్రారంభోత్సవం చేశారు. కేంద్రానికి ఆరోగ్య మంత్రి శ్రీ మణిక్యవేలు ప్రారంభం చేశారు. గవర్నరు శ్రీ ఎ. సి. జాకబ్. అధ్యక్షతవహించారు. డా॥ ముత్తులక్ష్మి రెడ్డి కృతజ్ఞతలు తెల్పుతున్నారు.

పుట్టకురుపు చికిత్స

టెలీకోబాల్టు యంత్రానికి ప్రారంభోత్సవం

మదరాసు, సెప్టెంబరు 6: అడయార్‌లోని పుట్టకురుపు చికిత్సాకేంద్రానికి ఆటమిక్ యనర్జీ ఆఫ్ కెనడాలిమిటెడ్ దానంగాఇచ్చిన టెలికోబాల్టుపరికరాలకుడాక్టరు వి. లక్ష్మణస్వామి మొదలియార్ నిన్న సాయంత్రం ప్రారంభోత్సవం చేశారు.

సభకు అధ్యక్షతవహించిన మదరాసు గవర్నరు శ్రీ ఎ. జె. జాన్ ఈపరికరాల వల్ల పుట్టకురుపు వ్యాధిని ప్రారంభదశలో తెలుసుకొని చికిత్సచేయటానికి వీలు అవుతుందని చెప్పారు.

ముదిరిపోయిన పుట్టకురుపు వ్యాధిని కూడా చికిత్సచేసి అమూల్యమైన సేవ చేస్తున్నందుకు ఆరోగ్య మంత్రి శ్రీ మాణిక్యవేలు నాయకర్ డాక్టరు ముత్తులక్ష్మిరెడ్డిని ప్రశంసించారు.

కార్యక్రమం రామకృష్ణ మఠానికి చెందిన స్వామి కైలాసానంద ప్రార్థనతో ప్రారంభమైంది. పుట్టకురుపు చికిత్సాకేంద్రం డైరెక్టరు డాక్టరు పి. అరుణాచలం స్వాగతం ఇస్తూ రు 4 లక్షలు ఖరీదుచేసే పరికరాలను ఇప్పించినందుకు కేంద్రప్రభుత్వానికి కృతజ్ఞత తెలిపారు. కోబాల్టు థెరాపీ నిర్మాణానికి సహాయంచేసిన సత్యనారాయణ సోదరులకు, రాఘవ, వరాలకూడా కృతజ్ఞత తెలిపారు. ఈబ్లాకు నిర్మాణానికి సుమారు రు 35 వేలు ఖర్చు అయింది. డాక్టరు కృష్ణమూర్తి సంస్థ నివేదిక సమర్పించారు.

డాక్టరు లక్ష్మణస్వామి మొదలియార్ తరువాత రాజకుమారి అమృతకౌర్ పటాన్ని ఆవిష్కరించారు.

"అమృతకౌర్ రాజకుటుంబంలో పుట్టి త్యాగపూర్వక సహకారాలు త్యాగం చేశారు. ఆమె ఫ్రెంచి, ఇటాలియన్ భాషల్లో అనర్గళంగా మాట్లాడగలరు. ఆమె భారతీయ సంస్కృతికి పరిణామైన ప్రతిబింబం. ఆమె అంటే నిడెశాలలో మహాగౌరవంవుంది. అని మొదలియార్ అన్నారు.

కెనడా వాణిజ్య కమీషనరు శ్రీ టి. ఎఫ్. హారిస్ హైకమీషనర్ శ్రీ షెఫర్ రోనింగ్ పంపిన శుభసందేశాన్ని అందజేశారు.

డా॥ శ్రీమతి ముత్తులక్ష్మిరెడ్డిసంస్థకు ఉదారంగా విరాళాలు ఇచ్చి సహాయం చేయాలని ప్రజలకు, ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మదరాసు గవర్నరు రు 500 లు, రాజా సర్ యం. ఎ. ముత్తయ్యచెట్టియార్ రు 2,500 విరాళం ప్రకటించారు. డా॥ టి. బాలకృష్ణన్ ఒక పడక ఖర్చును శాశ్వతంగా భరిస్తామని వాగ్దానంచేశారు. డా॥ బి. సుందరవదనం వందనములర్పించారు.

తమిళనాడులో సోషలిస్టు ఉద్యమం

హైదరాబాదు, సెప్టెంబరు 6: తమిళనాడు సత్యాగ్రహంలో ఇప్పటివరకు 1200మంది సోషలిస్టు వలంటీర్లు ఆగ్రెఅయినారు. ఈ వలంటీర్లకు ఒక రోజు మొదలు మూడు నెలలదాకా శిక్షపడిందని, సోషలిస్టుపార్టీ కేంద్ర కార్యాలయం ప్రకటించింది.

సోషలిస్టుపార్టీ సంయుక్త కార్యదర్శి శ్రీ మనకలవాళ్ ఈ నెల 2వ వారంలో, కోయంబత్తూరులో సత్యాగ్రహం చేసి అరెస్టవుతారు. కేంద్ర సంఘ సభ్యుడు శ్రీ సుహజేవసింగ్ సెప్టెంబరు 9 నుంచీ తమిళనాడులో పర్యటిస్తారు.

మోడల్ డ్రాయింగు పరీక్షా ఫలితాలు

కర్నూలు, సెప్టెంబరు 8: నవంబరు, డిసెంబరు (1956)లో ఏలూరు కేంద్రంలో జరిపిన ఫ్రీహ్యాండ్ ఔట్‌లైన్ మోడల్ డ్రాయింగు (హైయర్ గ్రేడ్) పరీక్షా ఫలితాలు:

రెండవ తరగతి: 455 456 457 462 463 477.

ఏలూరు పురపాలకుల వినతి

ఏలూరు, సెప్టెంబరు 6: "ఆహార పదార్థాల ధరలు నిలకడగా ఉండక క్రమక్రమంగా పెరిగి జనసామాన్యపు కొనుగోలుశక్తిని దాటిపోయిన పరిస్థితికి ఆందోళన చెందుతూ ఆహార పదార్థాలను చౌకగా అమ్మించటానికి దుకాణాలను తెరవాలని ప్రభుత్వానికి పురపాలక సంఘం గత సాయంకాలం జరిగిన సమావేశంలో విజ్ఞప్తి చేశారు. శ్రీ దామరాజు వెంకట్రావు అధ్యక్షత వహించారు.

పోచారం, నిజాం సాగర్ ప్రాజెక్టులు

మంత్రిచే తనిఖీ

హైదరాబాదు, సెప్టెంబరు 7: పోచారం నిజాంసాగర్ ప్రాజెక్టులను ఈ నెల నాలుగు, అయిదు తేదీలలో నీటిపారుదల సౌకర్యాలశాఖ మంత్రి శ్రీ జె. వి. నరసింగరావు తనిఖీ చేశారు.

నిజాంసాగర్ డామ్‌నూ, కాలవలనూ మంత్రి తనిఖీచేసి ప్రాజెక్టు ఆయకట్టుకు నీటిని సప్లయిచేసే వ్యవహారానికి సంబంధించిన సమస్యలను నిజామాబాద్ కలెక్టరులోనూ, సూపరింటెండింగ్ ఇంజనీరుతోనూ, ఇతర అధికార అనధికారులతోనూ మంత్రి చర్చించారు. రైతులకు కలుగుతున్న కొన్ని చిక్కులను తొలగించవలసినదిగా అధికారులకు మంత్రి సలహా చెప్పారు.

హనుమన్ పల్లివద్ద జల విద్యుచ్ఛక్తి ఉత్పత్తికేంద్రాన్ని మంత్రి చూచారు. ఆ కేంద్రం పనిచేసేపద్ధతిని మంత్రికి అధికారులు వివరించారు. నిజాంసాగర్ సరస్సునుంచి విడవకుండా నీరు సప్లయి కావడంవల్ల కలుగుతున్న చిక్కులను కూడా మంత్రికి వివరించారు. ఆ తరువాత అక్కడి కార్మికులవాడను మంత్రి చూచారు.

సభలు-సమావేశాలు

తూ. గో. జిల్లా గ్రామోద్యోగుల మహాసభ యీ నెల 12 న రాజమండ్రి వారం వారి సత్రంలో జరుగుతుందని జిల్లా సంఘ కార్యదర్శి శ్రీ జేశెట్టి నరసింహమూర్తి ప్రకటిస్తున్నారు.

ప. గో. జిల్లా కాంగ్రెసు కార్యవర్గ సమావేశం యీ నెల 11 న పాలకొల్లులో శ్రీ అల్లూరి బాపిసీడు అధ్యక్షతన సమావేశ మవుతుందని శ్రీ మాలే వెంకటనారాయణ తెలుపుతున్నారు.

సారస్వతాభిలాషను పెంపొందించుకోవాలి

కావలిలో కాటూరి వెంకటేశ్వరరావు విజ్ఞప్తి

కావలి, సెప్టెంబరు 6: "సందర్భమువల శిక్షణశిబిరాలలో అవధానములను కొత్తమారుమును కనిపెట్టి శ్రీ తిరుపతి వేంకటేశ్వర కవులు సాటిలేని కీర్తి పొందారు. స్వతంత్రంగా కావ్యనిర్మాణము చేసి, ప్రజలలో సాహిత్యాభిలాషను పెంపొందించారు. కవిత్వమన్నా, కవులన్నా ప్రజాసామాన్యంలో కీర్తిని వృద్ధిచేశారు. మనశ్శాంతికి, సాహిత్య సిపాసకన్న వేరుమార్గం లేదు. విద్యార్థులు ముఖ్యంగా భాషా విషయంలో కృషిచేసి, ఉత్తమకావ్యాలు చదివి రసానుభూతి పొందడానికి ప్రయత్నం చేయాలి" అని శ్రీ కాటూరి వెంకటేశ్వరరావు మొన్న బోడ్డు పకలార్థసాధక పాఠశాలా సారస్వత సంఘానికి ప్రారంభోత్సవం చేస్తూ అన్నారు. తిరుపతి కవుల చరిత్రను, వారి కవితా మాధుర్యాన్ని వివరించారు.

శ్రీయరుడిపాటి కోదండరామయ్య విద్యార్థుల తరఫున శ్రీ వేంకటేశ్వరరావును, చందన తాంబూల, ఖద్దరు శాల్వలతో సత్కరించారు. శ్రీ కాటూరి, శ్రీ పింగళి సౌందరవందాది కావ్య రచనలు సాగించి తెనుగుభాషకు చేసిన సేవను కొనియాడి, అట్టి విద్వత్కవులు సారస్వత సంఘ ప్రారంభకులు కావడం తమ అదృష్టముగా భావిస్తున్నామన్నారు. శ్రీ కేసరి సుందరరామ శర్మ వందన సమర్పణ చేశారు.

జ్యోతిశ్శాస్త్ర ప్రముఖుని మృతి

ఏలూరు, సెప్టెంబరు 8: శ్రీ గడిక సూరి పంచటపల్లి శాస్త్రి నిన్న స్వర్గస్థులైనారు. వీరికి జ్యోతిశ్శాస్త్రంలో మంచి ప్రవేశంకలదు. ధర్మశాస్త్రాలు ప్రాచీన వైద్య విధానాలు బాగా తెలుసుకున్నవారు. (స్వ. వి.)

నాగార్జునసాగరం ప్రయోజనాల పరిశీలనకు మళ్ళీ మంత్రులు

అభివృద్ధి మండలి నిర్ణయాలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, సెప్టెంబరు 7: నాగార్జునసాగరం ప్రాజెక్టువల్ల కలిగే సాంఘిక ఆర్థిక ప్రయోజనాలను సుమారు రు 5½ లక్షలు, వ్యవసాయ ప్రయోజనాల పరిశీలనకు సు 3½ లక్షల అంచనాలను నిన్నటి సమావేశంలో నాగార్జునసాగరం అభివృద్ధి మండలి ఆమోదించింది.

ప్రాజెక్టు నిర్మాణంవల్ల మునిగిపోయే గ్రామాలలోని ప్రజలకు పునరావాసం కల్పించే సమస్యను అభివృద్ధిమండలి పరిశీలించింది. పనివేళలు, కూలీరేట్ల అటవీ ప్రాంతాలలో జీవనం వారికి పునరావాసం మేర్పాటు చేస్తారు.

ప్రాజెక్టు ప్రధానాధికారి శ్రీ ఎస్. చక్రవర్తి, డామ్ ప్రధాన ఇంజనీరు శ్రీ జఫల్ ఆలీ, కాలవల ప్రధాన ఇంజనీరు శ్రీ జి. ఎ. నరసింగరావు, వ్యవసాయ శాఖ సహాయ డైరెక్టరు శ్రీ పృథ్వీరాజ్ భారత్ సేవక్ సమాజ్ ప్రతినిధి శ్రీమతి తుల్జ, డాక్టరు హూసాన్, డాక్టరు నాగభూషణం, డాక్టరు పర్వేశ్వరరావు సమావేశానికి వచ్చారు.

కాలవల వ్యవహారంవిషయాలను చర్చించేందుకు ఈ నెల 16 న నాగార్జున సాగరం అభివృద్ధి మండలిమళ్లీ సమావేశ మవుతుంది.

నుడికొలవ తవ్వకం పని

నాగార్జునసాగరం కుడికొలవ తవ్వకం పనిలో ప్రస్తుతం సుమారు ఆరువేల మంది పనిచేస్తున్నారు. ఈ సంవత్సరానికి కేటాయించిన రు 1 కోటి 80 లక్షల్లో రు 81 లక్షలు ఖర్చయినవి. కాలవ 17వ మైలుదగ్గర తవ్వకం పనిజరుగుతోంది. 20 వ మైలు నుంచి 42 వ మైలు దాకా కాలవ తవ్వకానికి మరొక పబ్లిక్ వర్క్సుమండలం మంజూరైంది. కోటిన్నర రూపాయలుచేసే పెద్ద "డామ్" నిర్మాణానికి టెండర్లను పిలిచారు. మాచర్లకు ఎనిమిదిమైళ్ళల్లో ఈ డామ్ నిర్మాణం స్థలం ఉన్నది.

పబ్లిక్ వర్క్సుశాఖ జాదాపు పదకొండు మండలాల (డివిజన్ల) అధ్వర్యానతవ్వకంపనిజరుగుతోందియంత్రాలు పనిచేస్తుంటే రెప్పవేయకుండా చూడాలి అని సిబ్బందికి ఆదేశాలిచ్చినట్లు తెలుస్తున్నది.

నాగార్జునసాగరం ప్రధాన ఇంజనీరింగ్ ఇంజనీర్ శ్రీ ఎమ్. ఎ. రహమాన్, ప్రధాన ఇంజనీరు శ్రీజి. ఎ. నరసింహారావు పర్యవేక్షణలో కాలవల తవ్వకం నిరీక్షణ సవ్యతకంటే బాగా జరుగుతోంది-నిర్మించిన దానికంటే ఎక్కువ పని జరిగింది.

డామ్ నిర్మాణం, కాలవల తవ్వకం అంచనాలను గురించి నాగార్జునసాగరం ప్రాజెక్టు నిర్వహణమండలి ప్రధానాధికారి శ్రీ ఎస్. చక్రవర్తితోనూ, కార్యదర్శి శ్రీ డి. విశ్వనాథంతోనూ సమాజ సంపదశాఖ డిప్యూటీ డైరెక్టరు శ్రీ హరిసింగ్ సమాలోచనలు జరిపారు.

"డామ్" భవిష్యత్తు సంగతీ, ఆర్థిక ప్రయోజనాలవ్యవహారాన్నీ కేంద్ర ఆర్థిక మంత్రితోనూ, కేంద్రప్రభుత్వ అధికారులతోనూ మాట్లాడేందుకు శ్రీచక్రవర్తి బయలుదేరి వెళ్లారు.

బుదరులో కుంభవృష్టి

బుదరు, సెప్టెంబరు 7: నేటి మధ్యాహ్నం కుంభవృష్టి కురిసింది. సుమారు 8 అంగుళాలు కురిసినట్లు అంచనా. రస్తాలు పల్లపుప్రాంతాలు జలమయమైయి. మోకాటిలోతు నీరు నిలచిన. రోడ్లపై రాళ్ళపోకలు సరిగ్గా సాగడంలేదు. కాంటన్‌మెంట్ రోడ్డుపైనున్న కార్యాలయాల ఆవరణలన్నీ నీటితో నిండాయి.



డిస్ట్రిబ్యూటర్లు :- ఆంధ్రప్రదేశ్ : మెసర్సు నవయుగ ఫిల్మ్సు, విజయవాడ, గుంతకల్లు, సికింద్రాబాదు, మద్రాసు.